VISALAANDHRA, VIJAYAWADA-, Phone 376

* * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 65] విజయవాడ • 7-6-1965 సోమవారం [4 పేజీలు 8 పై

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34.00
ఆరు మాసాలు	15 : 50	17 : 00
మూడు మాసాలు	7 · 75	8 : 50
ఒక మాసం	2 : 65	2 : 90

మద్యనిషేధం రద్దు కావాలని స్వతంత్రపార్టీ డిమాండు

న్యూఢిల్లీ, జూన్ 6

మద్యనిషేధ చట్టం పూర్తిగా విఫలమైందనీ, అందువల్ల రాష్ట్రాలలో ఆ శాసనాన్ని రద్దుచేయాలని నేడిక్కడ ప్రారంభమైన ఆంధ్ర స్వతంత్రపార్టీ సదస్సు డిమాండు చేసింది.

ఆహారసమస్యపై పోరాటం ఇప్పటినుండే ప్రారంభం కావాలి

మంత్రులవాగ్దానాలను నమ్ముకొనిఉపేక్షిస్తే తిరిగి కరువుపరిస్థితితప్పదని శ్రీడాంగేహెచ్చరిక

అన్నిరాజకీయపార్టీలూ, కార్మిక,కర్షకసంఘాలూ, పోరాటానికి సమైక్యంగా సన్నద్ధంకావాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూన్ 6

ఆహారసమస్యపై ఇప్పటినుండే సమైక్యపోరాటంసాగించాలని, భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీఎస్ ఏ.డాంగే, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకూ, కార్మిక, కర్షక తదితర ప్రజాసంస్థలకు విజ్ఞప్తిచేశారు. దొంగ నిల్వలను బయటికి లాగడానికి, ధరల పెరుగుదలను నిరోధించేందుకూ, ఆహార ధాన్యాల పంపిణీకి ప్రజాప్రతినిధి సంస్థలను నెలకొల్పేందుకూ, తిండి దొంగలను తగిన శిక్షలు అమలు జరిగేలా చూడడానికి. దేశ వ్యాపితంగా సంగ్రామ సమితులు వలంటీరు దళాలను ఇప్పటి నుంచీ సమాయత్తం చేయాలన్నారు.

"న్యూఏజ్" పత్రికద్వారా చేసిన ఈ విజ్ఞప్తిలో శ్రీ డాంగే ఇలా అన్నారు:

మే, జూన్ మాసాల్లో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. భారత దేశంలోని సుక్షేత్రాలు నీటిలు తీస్తున్నాయి. రైతాంగం లోకరికోసం ఎదురుచూస్తూ ఏరువాక సాగించడం కోసం సిద్ధమౌతున్నది. ఈ సంవత్సరాంతానికి, వచ్చే ఏడు ప్రారంభానికీ తిండిగింజలను గురించిన అలోచన ప్రారంభమైంది. సెప్టెంబరు మాసం చేరుకొనుతున్నది.

గత సంవత్సరం సెప్టెంబరు మాసంలో అత్యంత తీవ్రమైన ఆహార సంక్షోభం దాపురించింది. నిజానికిఆహారధాన్యాలుఅంత కొరతగా లేవు. అయితే అవి ప్రజల జీవితానికి వెళ్ళిపోయాయి. గ్రామీణ ప్రజల ఆకలిమీద బడ్డ వ్యాపారస్థులూ, దొంగనిల్వదారులూ, దళ్లవ్యాపారులూ లాభాలార్జించి బలిసిపోతున్నారు.

కాంగ్రెసు మంత్రులు ప్రతిచోటా ప్రకటనలు, బెదిరింపులు, తప్పుడు హామీల వంటకుప్ప తెప్పలుగా వండివార్చారు. కొద్దిమంది చట్టవ్యాపారుల గోదాములమీద కంటికి నదుటగా కనిపించే విధంగా దాడులు జరిగాయి, వెంటనే విరమించబడ్డాయి. దొంగ నిల్వదారుల అరెస్టులు జరిగాయి. కేసులు పెట్టారు, వెంటనే గుట్టు దప్పుడు లేకుండా దొంగ నిల్వదారులను విడిచి పెట్టారు. కేసులను రద్దు చేసుకున్నారు - కనీసం కొన్నింటినైనా.

పూర్వం హడన్-అల్-రషీద్ కాలంలో లాగా మన హోం మంత్రిగారు మారువేషంలో వెళ్ళి కూడా విషయాలను చూచారు.

ప్రజలేటు దియ్యం మిల్లులను దెబ్బతీయడానికి ప్రభుత్వ రంగంలోనే కొత్తగా దియ్యం మిల్లులనూ, పిండి మిల్లులనూ స్థాపిస్తామని ఆహార మంత్రి బెదిరింపు చేశారు.

నాగ్దానాల ఘుమ్మరం

ఆహారధాన్యాల వర్తకులకు అప్పులు పెట్టడం మానుకోవాలని వ్యాపారులను కోరడంజరిగింది. వ్యాపారుల కాళ్లు తెగనరకడానికంటూ నూరు కోట్ల రూపాయల పెట్టుబడితో ఆహార కార్పొరేషన్ రంగ ప్రవేశంచేసింది. ఇంచుమించుగా ఒక విప్లవమే వచ్చినంతగా అర్భాటం జరిగింది. కొత్తమంది రానారంభించేసరికికొత్త కొత్త తీర్మానాలూ, నిర్ణయాలూ వచ్చాయి. కొత్త పంట తడబడంలోనే ధాన్యసేకరణ జరుపుతామన్నారు. ధరల పరిస్థితిని సడలించడానికై ఈ సంవత్సరం అన్నపొకర్యాలను నిరోధించడానికి కొత్త ఆర్థిక సంబంధమైన చర్యలు తీసుకుంటారని ఆర్థిక శాఖామాత్యులు తమబడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.

భాషా సమస్య భావావేశపు వరదకు తాత్కాలికంగా కొట్టుకు పోయిన ఆహార మంత్రి తిరిగి వచ్చారు. ఈ సంవత్సరం ఇప్పటికెన్నడూ పండనంతపంట-8కోట్ల72 లక్షల టన్నులు పండిందని గంభీర ప్రకటన చేశారు.

అందోళన అనవసరం. ఈ సంవత్సరం ఆహార సంక్షోభముండదు. పంట 8 కోట్ల 72 లక్షల టన్నులు పండింది. ఈ మనతలంతా కాంగ్రెస్‌దే- కష్టపడిపండించిన రైతుకు కాదు.

అందువల్ల గత సంవత్సరం ఢిల్లీలో అరెస్టు చేసిన దొంగనిల్వదారు లందరినీ విడిచిపెట్టారు. వారిపై గల కేసులను ఉపసంహరించారు, ప్రభుత్వ ఉత్తర్వును దాడుగా ఉల్లంఘించిన దొంతాయిలోని బడా వ్యాపారులు - తమవ్యక్తులతో వారి మెప్పు సంపాదించేందుకై - పునరాసం కల్పించారు.

ఆర్థికమంత్రి వాగ్దానం లక్షరాల అబద్ధమని రుజువైంది, ఈ సంవత్సరం ధాన్యాలు ఇంతకు ముందుకంటే హెచ్చుగావ్యాపారులకు అప్పులు పెట్టాయి. గత సంవత్సరం ఆహార కరువు మూలంగా ధ్యాయలు సంపాదించిన వారుకూడా అత్యధిక మొత్తంలో పుంచి.

ఆహారమంత్రి ప్రకటనలు కూడా అసత్యాలని తేలిపోయింది. ప్రభుత్వ రంగంలో

(మిగతా 2 వ పేజీలో)

బందరు నీటిటాంకులోనే పరుగులు?

బందరు, జూన్ 6

బందరు మునిసిపల్ నీటి కుళాయిల్లోపుగుంటకు సంబంధించిన మరికొన్ని ఆశ్చర్యకర విషయాలు ఇప్పుడు బయటపడు తున్నాయి. చెరువులోనుంచి మంచినీరు టాంకులోనికి నింపి అక్కడి నీటిని పిల్లరువేసే పై టాంకులోకి పంపి అక్కడి నుంచి సరఫరా చేస్తారు. పిల్లరు కాబడే టాంకులు ప్రతి పదిహేను రోజులకు శుభ్రంచేసి నున్నంకొట్టి నీటిని నింపుతారు. కాని యీమధ్య చాలా కాలం నుంచి పిల్లరు టాంకులను శుభ్రంచేయుట కాని, సున్నం కొట్టుట గాని జరుగనందున పిల్లరయ్యే టాంకు పుడుగులు తొట్లెలకు తొట్లెలు లక్షల కొద్దీ సంఖ్యలోపుట్టి అయిపట్టడానికివల్లయిఅయ్యే టాంకుల్లోకి వెళ్లి అక్కడ నుండి మొత్తం పట్టణానికి ఈ పుడుగులు వస్తున్నాయి. పిల్లరు టాంకు బాగుచేసేవా పుడుగులు పోవులేదు, దానికి కారణం గొట్టాలలో కూడా పుడుగులు నిల్వపుండటేనని తెలుస్తోంది. ఇంజనీరు వారంలో రెండు మూడు రోజులు పట్టణంలో పంపిణీ పోవుట, నీటి సరఫరా పద్ధతిగా మాడకపోవుట అక్కడ నిల్వుండిపోయే నీటి సరఫరా పనికాకుండా యింటి దగ్గర స్వంతనలను చేయించుకొనుటవల్ల మొత్తం పట్టణానికే ప్రమాదం వాటిల్లింది. లక్షమైన జనాభాగల పట్టణంలో నీటి సరఫరావిషయంలో యింత అశ్రద్ధచూపించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటంపట్ల ఇక్కడ చాలఆందోళనగా వున్నది. వెంటనే విచారణ జరిపించి దానికి బాధ్యులయిన వారిని శిక్షించాలని ప్రజలుకోరుతున్నారు. (ఎ. వి.)

కొచ్చిన్ రేవులో 1200 బోటు కార్మికుల సమ్మె

మూలవేతనాన్ని హెచ్చించాలని, వేతనాల ఉపసంఘం సిఫారుసుల మేరకు కరువుభత్యం ఇవ్వాలని డిమాండ్

ఎర్నాకుళం, జూన్ 5

మూలవేతనాన్ని పెంచాలని, ఓడరేవు పనివారల వేతనాలను పరిశీలించిన ఉపసంఘం చేసిన సిఫారుసల ననుసరించి కరువుభత్యాన్నివ్వాలని డిమాండు చేస్తూ కొచ్చిన్ రేవులోని 1200 మంది బోటు కార్మికులు జూన్ 1 అర్ధరాత్రి నుండి సమ్మె చేస్తున్నారు.

ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు కేంద్ర సంస్థవుండింపుల అధికారి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

సమ్మె పలితంగా రేవులో సాధారణంగావి పాటులు ఆగిపోయాయని అధికారులు ప్రకటించారు.

ఈ వివాదాన్ని కేంద్ర పారిశ్రామిక ట్రిబ్యునల్ మధ్య వర్తిత్వానికి నివేదించారు. జూన్ 8 న పారిశ్రామిక ట్రిబ్యునల్ వివాదాంశాలను పరిశీలించనున్నది.

తమ అధీనంలోని 200 బోట్లలోని కార్మికులు కంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్నారని, ప్రస్తుత పరిస్థితిలో, బోటు దాడుగా పార్టీలను మార్చకుండా కార్మికుల కోర్కెలను అంగీకరించజాలమని వారనలు చేస్తున్నారు.

మూలవేతనాన్ని పెంచటం ద్వారా రాష్ట్రాలకు సహాయాన్ని అందజేయాలని, వేతనాల ఉపసంఘం సిఫారుసుల ప్రకారం కరువు భత్యం ఇవ్వాలని కార్మికులు డిమాండు చేస్తున్నారు.

తూర్పు బెర్లిన్‌కు 80 వేల మంది

ప. బెర్లిన్ పౌరులరాక

బెర్లిన్, జూన్ 5

తూర్పుజర్మనీ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాన్ని వినియోగించుకొని పశ్చిమ బెర్లిన్ పౌరులు 80 వేల మంది నేడు తూర్పు బెర్లిన్‌లోనికి ప్రవేశించి ఆ నగరభాగంలోవున్న తమ బంధు మిత్రులను కలుసుకున్నారు.

పైకి స్నేహపూర్వక వాతావరణం కనిపిస్తున్నప్పటికీ తూర్పు జర్మనీ ప్రభుత్వం యిందుకు ప్రత్యేక ప్రమోదమూలు పత్రాలను మంజూరు చేసింది.

కామన్వెల్తు ప్రధాన మంత్రుల సభకు భారత ప్రతినిధివర్గం

సభ్యుల వివరాల వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 5

లండన్‌లో యీ నెల 17 నుండి 25వరకు జరిగే కామన్వెల్తు ప్రధాన మంత్రుల సభకు వెళ్ళే భారత ప్రతినిధి వర్గాన్ని చ్యవాటు చేశారు.

ఈ ప్రతినిధి వర్గంలో ప్రధాన మంత్రి శాస్త్రి, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా, విదేశీవ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. కృష్ణన్, ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ రాజేశ్వర్‌ప్రసాద్ వున్నారు. రెండో పర్యాయం జరుగుతున్నదని శ్రీ శాస్త్రి జూన్ 15 న లండన్ చేరుకుంటారు. అక్కడ ప్రధాన మంత్రి స్వరణ్‌సింగ్, కృష్ణన్ కలుస్తారు.

దేవతీర్థ శిఖరారోహణ

పలు, జూన్ 5

ఏడుగురు సభ్యులు గల పౌరాణి పర్వతారోహక దళం ఒకటి హిమాలయాలలో వున్న దేవతీర్థ శిఖరాన్ని మొన్న అధిరోహించింది. ఈ శిఖరం సుమారు 19687 అడుగులుంటుంది. ఈ దళంలో యిద్దరు స్త్రీలు కూడా వున్నారు. ఈ విషయాలు ఈ పర్వతారోహక దళ నాయకుడు వందన వార్తాలద్వారా తెలిసింది.

ప్రస్తుత 47 వ అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశం నేడు జెనీవాలో జరుగుతుంది. కార్మిక సంక్షేమ మంత్రి అన్నారు.

కలకత్తాలో అగ్నిప్రమాదం

30 వేల నూలుబేళ్ళ నష్టం

కలకత్తా, జూన్ 5

కలకత్తా నగరంలో గార్డెన్‌రీచ్ ప్రాంతంలో ఒక నూలుమిల్లులో జరిగిన అగ్నిప్రమాదంలో 30 వేల నూలుబేళ్ళు కాలిపోయినవి.

10 అగ్నిమాపక దళాలు పనిచేసి మంటలను ఆర్పివేశాయి.

భారతీయుని శిరస్సు కిమ్మత్తురు 25 లు

పాక్ ప్రభుత్వ ఘోరకలి

న్యూఢిల్లీ, జూన్ 5

జమ్మూ కాశ్మీరులోని యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించిన రజాకార్లు బారీయుడిని చంపి ఆతని శిరస్సును రుజువుగా చూపిస్తే పాక్ ప్రభుత్వం శిరసు 1 కి. డు. 25 లు బహుమతి ఇస్తున్నదట!

ఈ విషయాన్ని అధికార ప్రతినిధి నేటి ఉదయం ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు. ఈ దారుణ కిరాతక కృత్యాన్ని రుజువుపర్చే ఫొటోలు భారత ప్రభుత్వం వద్ద ఉన్నాయని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

మాసుకోవాలని వ్యాపారులను కోరడంజరిగింది. వ్యాపారుల కాళ్లు తెగనరకడానికంటూ నూరు కోట్ల రూపాయల పెట్టుబడితో ఆహార కార్పొరేషన్ రంగ ప్రవేశంచేసింది. ఇంచుమించుగా ఒక విప్లవమే వచ్చినంతగా అర్భాటం జరిగింది. కొత్తమంది రానారంభించేసరికికొత్త కొత్త తీర్మానాలూ, నిర్ణయాలూ వచ్చాయి. కొత్త పంట తడబడంలోనే ధాన్యసేకరణ జరుపుతామన్నారు. ధరల పరిస్థితిని సడలించడానికై ఈ సంవత్సరం అన్నపొకర్యాలను నిరోధించడానికి కొత్త ఆర్థిక సంబంధమైన చర్యలు తీసుకుంటారని ఆర్థిక శాఖామాత్యులు తమబడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.

భాషా సమస్య భావావేశపు వరదకు తాత్కాలికంగా కొట్టుకు పోయిన ఆహార మంత్రి తిరిగి వచ్చారు. ఈ సంవత్సరం ఇప్పటికెన్నడూ పండనంతపంట-8కోట్ల72 లక్షల టన్నులు పండిందని గంభీర ప్రకటన చేశారు.

అందోళన అనవసరం. ఈ సంవత్సరం ఆహార సంక్షోభముండదు. పంట 8 కోట్ల 72 లక్షల టన్నులు పండింది. ఈ మనతలంతా కాంగ్రెస్‌దే- కష్టపడిపండించిన రైతుకు కాదు.

అందువల్ల గత సంవత్సరం ఢిల్లీలో అరెస్టు చేసిన దొంగనిల్వదారు లందరినీ విడిచిపెట్టారు. వారిపై గల కేసులను ఉపసంహరించారు, ప్రభుత్వ ఉత్తర్వును దాడుగా ఉల్లంఘించిన దొంతాయిలోని బడా వ్యాపారులు - తమవ్యక్తులతో వారి మెప్పు సంపాదించేందుకై - పునరాసం కల్పించారు.

ఆర్థికమంత్రి వాగ్దానం లక్షరాల అబద్ధమని రుజువైంది, ఈ సంవత్సరం ధాన్యాలు ఇంతకు ముందుకంటే హెచ్చుగావ్యాపారులకు అప్పులు పెట్టాయి. గత సంవత్సరం ఆహార కరువు మూలంగా ధ్యాయలు సంపాదించిన వారుకూడా అత్యధిక మొత్తంలో పుంచి.

ఆహారమంత్రి ప్రకటనలు కూడా అసత్యాలని తేలిపోయింది. ప్రభుత్వ రంగంలో

(మిగతా 2 వ పేజీలో)

పైలాన్‌లోవేయిమంది రైతుల ప్రదర్శన

గోదావరి డామ్ నిర్మాణానికై

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎదుట డిమాండ్

అహ్మదనగర్, జూన్ 5

గోదావరి లోయలో పైఠాన్ ఎగువ భాగాన ఎప్పుడూ కరువు సంభవించే ప్రాంతాలను రక్షించే విధి సరఫరా చేసేందుకు పైఠాన్‌దామ్‌ప్రాజెక్టు నత్వరించాలనిడిమాండ్ చేస్తూ పోరంగాబాద్ జిల్లా పైఠాన్ పట్టణంలో దాదాపు వెయ్యి మంది ఈ ఉదయం ప్రదర్శనలు జరిపారు. ఇటీవల పని ప్రారంభించబడిన ఖాదామ్ నిర్మాణ కార్యక్రమాలను వెంటనే ఆపు చేయాలని వీరు డిమాండ్ చేశారు.

గోదావరి నదిపై నిర్మించే డామ్ స్థలాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

భారత కమ్యూనిస్టు నాయకులు శ్రీ నానా పాటిల్, మహారాష్ట్ర భారత కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శ్రీ ఏకానతరావ్, లాల్‌నిషాన్ పార్టీ నాయకులు శ్రీ దత్తా దేశముఖ్ ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

పొలిటికల్ కాన్ఫరెన్సుచే శ్రీనగర్‌లో శాసన ధిక్కారం

శ్రీనగర్, జూన్ 5

ఈ రోజు జాయింట్రం, విద్యాశాఖలను ఏర్పరుచుకోవలసినదని, అయినప్పటికీ పొలిటికల్ కాన్ఫరెన్సు కార్యకర్తలు అరెస్టుచేయబడ్డారు. ఏడు పవిత్ర దేశ కార్యాచరణసంప్రదాయం ఎంచిన "జాసన ధిక్కారదోషదుం"లో మొదటి పాలంటీయర్ సభ్యులు.

అక్రమ్ ఖాన్ అనుచరుల వినాదాలు యిత్తడగా తీరు అరెస్టు చేయబడ్డారు.

అల్జీర్స్ మహాసభ కార్యక్రమం

అల్జీర్స్ జూన్ 6

ఆసియా-ఆఫ్రికా రాజ్యాలరెండవ మహాసభ అల్జీర్స్‌కు పశ్చిమంగా 12 మైళ్ళలోగల డిస్‌వస్ క్లబ్‌లో జూన్ 29వ తేదీ 10-30 గంటలకు ప్రారంభమవుతుందని గతరాత్రి అధికార ప్రకటన వెలువడింది.

జూన్ 24 వ తేదీన విదేశాంగ మంత్రుల సమావేశం జరుగుతుంది.

సోవియట్, మలేషియాల ప్రాతినిధ్య సమస్య, దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాంలకు ఆహ్వానం పంపేవిషయం, మహాసభ ఎజెండా గురించి విదేశాంగమంత్రులుచర్చించుతారు.

మహాసభకు 65 ప్రతినిధి వర్గాలు వస్తాయని భావిస్తున్నామని, అల్జీరియా న్యాయశాఖ మంత్రి మహమ్మద్ బెద్దిహాన్ అన్నారు.

ప్రపంచ నలుమూలల నుండి 1000 మంది పత్రికా విలేకరులు మహాసభ వార్తల సేకరణకోసం వస్తారని భావిస్తున్నామని చెప్పారు.

డిస్‌వస్ క్లబ్ భవనాలతో పాటు, అల్జీర్స్‌లోని 15 మంచి హోటళ్ల వీరందరి వసతికు వినియోగిస్తా మన్నారు.

దక్షిణ వియత్నామ్

ప్లీకూ శిబిరంపై గెరిల్లాల ముట్టడి

మరో జిల్లా కేంద్రంపై దాడి; సైగాన్ వర్గాల కంగారు

సైగాన్, జూన్ 6

వియట్‌కాంగ్ గెరిల్లాలు సైగాన్ రణాన్యంగా వున్న ప్లీకూ నగరాన్ని చుట్టుముట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికన్‌లు, సైగాన్ ప్రభుత్వ వర్గాలూ భావిస్తున్నవి. ఈ ప్రాంతం అంతటా నిన్న రాత్రి గెరిల్లాలు అనేకచోట్ల చిన్నచిన్న దాడులు చేశారు.

ప్లీకూ నగరం పరిసరాల్లోవున్న తమ రెండు శిబిరాలపైనా యీ రాత్రికే పెద్దఎత్తున గెరిల్లాదాడి సంభవమని అమెరికన్ వర్గాలు కంగారు పడుతున్నాయి.

సైగాన్ పైనికులు కొందరిని నిన్న నే అమెరికన్ హెలికాప్టర్లలో ప్లీకూకు తరలించారు.

ఈ సైనికులు అమెరికన్ శిబిరాల చుట్టూ కాపలా కాస్తున్నారు.

అమెరికన్ సైనికులవధ

గెరిల్లాలు నిన్నర్రాత్రి దాక్ సుట్ జిల్లా కేంద్రంపై దాడిచేశారు. ఈ ప్రదేశం ప్లీకూకు ఉత్తరంగా 60 మైళ్ళ దూరానవుంది. ప్లీకూనగరంనుండి ఉత్తరానికి వెళ్ళే ప్రధాన రహదారిమార్గాన్ని గెరిల్లాలు గండికొట్టారు. ఈ రోడ్డు పూర్తిగా నిరుపయోగమైపోయింది. జిల్లా ప్రభుత్వ కార్యాలయాలను గెరిల్లాలు కాల్చివేశారు. ఇద్దరు సైగాను సైనికులను చంపివేశారు.

మరో 15 వేల అమెరికన్ ధీరులు

సైగాన్, జూన్ 6

గెరిల్లాల చేతిలో దాపు దెబ్బలు తింటూ పికాపికలంపుతున్న దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైన్యాలకు, అమెరికా సైన్యాలకు అండగా, వరదలలో, బురదలో వియట్‌కాంగ్‌గెరిల్లాలతో తలపడి పోరాడగల 15000 మంది "వైర్యశాలురయిన" అమెరికా సైనికులు ఆదనంగా సైగాన్‌కు త్వరలో రానున్నారని దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికవర్గాల వారన్నారు.

అమెరికా రవాణా విమానాలద్వారా వీరంతా వస్తారట. వీరిలో మొదటి 3000 మంది ఇప్పటికే సైగాన్ చేరినట్లు కొందరు చెబుతున్నారు.

వరదలతో పొంగులువారే నదులను, వాగులనునుమాయాళంగాదాటడానికివనికివచ్చేసాధన సామగ్రిలో ఈ 15 వేలమంది పుంటూరని అన్నారు.

వర్షాలు ప్రారంభ మవటంతో గెరిల్లాల దాడుల తీవ్రత అధిక మయింది.

సెంట్రల్ హైలాండ్‌లోని మూడు గ్రామాల మీద గెరిల్లాలు దాడిచేసి నిన్న 21 మంది ప్రభుత్వ సైనికులను హతమార్చారు.

ఉత్తర ప్లేకూ, దక్షిణ ప్లేకూల మధ్యగల రోడ్డును గత రాత్రి గెరిల్లాలు తెగగొట్టివేశారు. మరొకచోట వంతెనను ధ్వంసంచేయడానికి ప్రయత్నించారు.

సహజీవనానికి చైనా నాయకుల వక్రభాష్యాలు

జకోస్లావేకియాలో మార్షల్ టిటోవిమర్శ

బెల్గ్రేడ్ (జకోస్లావేకియా), జూన్ 6

"చైనా కమ్యూనిస్టు నాయకులు శాంతియుత సహజీవనం అనే భావానికి అపార్థాలు కల్పిస్తున్నారు. అది శాంతి. సోషలిజాల లక్ష్య సాధనకోసం జరిగే పోరాటానికి విరుద్ధమన్నట్లు చిత్రిస్తున్నారు" అని యుగోస్లావియా అధ్యక్షులు టిటో నే డిక్కడ విమర్శించారు.

టిటో ప్రస్తుతం జకోస్లావేకియాలో పర్యటిస్తున్నారు.

"చైనానాయకులు శాంతియుత సహజీవనం అనే భావాన్ని వక్రీకరిస్తూ, శాంతి, సోషలిజాల వాస్తవప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అలా విమర్శించే దానిని బట్టిచూస్తే వాడు ప్రపంచంలో ఉద్రిక్తతను యథాతథంగా అట్టిపెట్టగోరుతున్నట్లు కన్పిస్తున్నది.

"ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలమధ్య నేడున్న భేదాభిప్రాయాలను పరిష్కరించు కోవడం అసాధ్యమేమీ కాదు. అయితే చైనా నాయకుల ప్రభుత్వ పోకడ యేమాత్రమూ ఆమోదయోగ్యం కాదు" అని ఆయన అన్నారు.

వారు తమ వాస్తవమైన అభిప్రాయాలను, విప్లవ పరమాలంతోనూ, సిద్ధాంత పోరాటమనే పొరవెనుక మరుగు పరుచుకుపరుచుకుంటున్నారు. వారి విధానాలు, శాంతి పోరాట కృషికి, సోషలిజం ప్రయోజనాలకూ విరుద్ధం, అని ఆయన అన్నారు.

టిటో ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులనూ, డొమినికన్ రిపబ్లిక్‌లో జోక్యాన్ని కాంగోలో సామ్రాజ్యవాద కుట్రలనూ నిరసించారు.

మానవ జాతిని నాశనంచేసే అణుయుద్ధ ప్రమాదం తిరిగి దేర్పుడిందని తాను భావిస్తున్నానని చెబుతూ, నిరాయుధీకరణ, మధ్య యూరప్‌లో అణ్వస్త్రాలను నిషేధించడం అవసరం అని చెప్పారు.

ప్రభుత్వ పథకం క్రింద నిర్మిస్తున్న గృహాల

గరిష్ట ధరల హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 5

కేంద్రప్రభుత్వం, గృహ నిర్మాణ పథకాలక్రింద, ఆర్థికంగా బలహీనవర్గాలవారికి, నిర్మిస్తున్న నివాసస్థానాల గరిష్టధరలను హెచ్చించడానికి నిర్ణయించింది.

1964 ఏప్రిల్ 1 న నాటి, తరువాతనాటి నిర్మాణం ప్రారంభించినస్థానాలకు, హెచ్చించబడిన గరిష్ట ధరలు వర్తిస్తాయి.

అదేసమయానికి పెరిగే ఖర్చులకలు, గృహ నిర్మాణ వస్తువులు, కూలి దృష్టిలో ఉంచుకుని, ఈ నిర్ణయం తీసుకోవడం జరిగినదని, అధికార పూర్వకంగా విడుదలచేసిన సమాచారాన్ని జట్టి తెలుస్తోంది.

గయ జిల్లాలో కొట్లాట

ఒకరి మరణం

నవరా, జూన్ 5

ఇక్కడకుదగ్గరగావున్న గొంగన్ గ్రామంలో సంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన కొట్లాటలో ఒకరు చనిపోయారు. నలుగురు గాయపడ్డారు. ఎన్నికలను రద్దుచేశారు. ఈ సంఘర్షణలో 29 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అమెరికా రోదసీ నౌకాయానం

మరో రోజు దాటగంత బడిగిం అవకాశం

హ్యూస్టన్ (టెక్సాస్), జూన్ 6

సాంకేతిక లోపం వలన నౌక మరో రోజు ఆదనంగా, 5 వ రోజుకూడా రోదసీయానం జరపడంసంభవమనీ, తద్వారా సోవియట్ యూనియన్ సాధించినరోదసీయానరికార్డు అధిగమి-దబడవచ్చని 'నాసా' డైరెక్టర్ క్రిస్టాఫర్ క్రాఫ్ట్ యూరోజు ప్రకటించారు.

ఇంతవరకూ రోదసీయానంలో సోవియట్ యూనియన్ సాధించిందే గరిష్టరికార్డు. 1963 జూన్‌లో సోవియట్ రోదసీ యాత్రికుడు వాలెరీ బైకోవ్‌స్కీ 119 గంటల 60 నిమిషాలపాటు రోదసీలో గడిపాడు.

హ్యూస్టన్‌కు సుమారుమనుకున్న 97 గంటల 50 నిమిషాల వ్యవధికి అవసరమైన దానికంటే అదనంగానే ప్రాణవాయువూ, యింధనాలు వున్నాయి అని క్రాఫ్ట్ చెప్పాడు.

విప్లవాలకు అనువైన పరిస్థితి

చౌ-ఎన్-లై ప్రసంగం

దారుస్సలామ్, జూన్ 5

ఆఫ్రికాలోనేగాక, ఆసియా-లాటిన్ అమెరికాలలో కూడా విప్లవాలకు అత్యంత అనువైన పరిస్థితి వున్నదని చైనా ప్రధాని చౌ-ఎన్-లై నే డిక్కడొక బహిరంగ సభలో అన్నారు.

ఆఫ్రికా జాతీయ విముక్తి ఉద్యమం, ఆసియా, లాటిన్ అమెరికా దేశాల విముక్తి ఉద్యమాలతో కలిసి, సామ్రాజ్యవాదానికీ, పంపిణీవానానికి సమాజాలకు విధానానికి వ్యతిరేకంగా బ్రహ్మాండమయిన శక్తిగా రూపొందించాలని అన్నారు.

సామ్రాజ్యవాదాన్ని, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ఖండిస్తూ, ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికాదేశాలు సౌభాగ్యవంతం కావటం అమెరికాకు యిష్టంలేదని చౌ - ఎన్ లై అన్నారు.

తమ దేశాల ప్రజలమీద స్వారీ చేస్తూ వలస పాలన క్రింద ఇంకా ఈ ఖండాల ప్రజల్ని తొక్కి పెట్టాలని కోరుకున్నదన్నారు.

డెసీవా ఒప్పందాలను దాకోటంగా ఉల్లంఘించి వియత్నాంలో సైగ్రువిడివి దురాక్రమణ యుద్ధాలకి దిగిందని అన్నారు.

దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంస్థ దన నాయకత్వాన, ఉత్తర వియత్నాం ప్రజల అండదండలతో దక్షిణ వియత్నాం ప్రజలు అమెరికా దురాక్రమణ దాడుల్ని ఎదిరించి పోరాడుతున్నారని అన్నారు.

విరోచితంగా పోరాడుతున్న దక్షిణ వియత్నామ్ ప్రజలకు జాతీయ విముక్తి సంస్థ దన నాయకత్వాన, ఉత్తర వియత్నాం ప్రజల అండదండలతో దక్షిణ వియత్నాం ప్రజలు అమెరికా దురాక్రమణ దాడుల్ని ఎదిరించి పోరాడుతున్నారని అన్నారు.

విరోచితంగా పోరాడుతున్న దక్షిణ వియత్నామ్ ప్రజలకు జాతీయ విముక్తి సంస్థ దన నాయకత్వాన, ఉత్తర వియత్నాం ప్రజల సమగ్ర ప్రజలు చేతనయినంత సహాయ, సహకారాలు అందించాలని అన్నారు.

వియత్నాం ప్రజలు జరుపుతున్న న్యాయ సమ్మతమయిన పోరాటానికి సహాయపడటం 65 కోట్లమైన చైనా ప్రజలందరి యొక్క కర్తవ్యంగా తాను భావిస్తున్నానని అన్నారు.

కాశ్మీరులో శాంతి భద్రతలపై అతిమోశస్తులు పూడయ

శ్రీనగర్, జూన్ 3

భారతీయ పత్రికలు, విదేశీ పత్రికలు కూడా "కాశ్మీరులో శాంతిభద్రతలు సరిగ్గాలేవు అతి కడాస్తులు" వ్రాస్తున్నాయని, కేంద్ర విద్యా మంత్రి శ్రీ కాళా ఇర్కాపి ఉపన్యాసం, మంత్రుల సమావేశ సందర్భంలోవివరించారు.

ఈ విధంగా అతిశయోక్తులు ప్రచురించడం కాశ్మీరు విషయంలో మాత్రమే కాదని, దేశంలోని యితర ప్రాంతాలను సంబంధించి కూడా యిలా జరుగుతూవుందని ఆయన చెప్పారు.

కాశ్మీరు శాంతి భద్రతల పరిస్థితి సంబంధించి, భారతీయ పత్రికలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

గుంటూరులో అగ్నిప్రమాదం

గుంటూరు, జూన్ 6

గుంటూరు అరండల్‌పేట కూరగాయల మార్కెట్ 1 వ నెంబరు అగ్నిప్రమాదం జరిగి 6 దుకాణాలు కాలిపోయాయి. వీరంతా పేదలు.

అగ్నిప్రమాదం సంభవించడానికి కారణం కేంద్రమంత్రి శ్రీ కాళా ఇర్కాపి పర్యటనకు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అని తెలిసింది.

అమెరికన్ అంతరిక్ష యాత్రికులకు ప్రావ్దా అభినందన

మాస్కో, జూన్ 5

అమెరికా రోదసీ యాత్రికుల అంతరిక్షయాత్ర అమెరికన్ శాస్త్రవేత్తలకూ, యింజనీర్లకూ, అంతరిక్ష యాత్రికులకూ ఘనవిజయం అంటూ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" నేడు వేనోళ్ల అభినందించింది.

సోవియట్ రోదసీ యాత్రికులు కాలించిన విజయాన్ని వారూ పాల

విశాలాంధ్ర

గుప్త ధనం చిద్విలాసం

కాంగ్రెసు ప్రభుత్వ చల్లని హాయాంలో అనేక వక్ర మార్గాల ద్వారా ధనం గడించడం ఆదాయం పన్ను వగైరా చెల్లించకుండా దాచి వేయడం సర్వసాధారణమై పోయింది. అలా గొప్ప నిధులను దిగమ్రింగిన తిమింగలాలు – గుప్త వ్యాపారులు కోటీశ్వరులు ఎందరో వున్నారు.

పదేళ్ళ క్రితమే బ్రిటిష్ ఆర్థిక వేత్త నికలస్ కాల్డార్ పన్నుల ఎగవేత భారత దేశంలో హెచ్చుగా వుందనీ. అలాంటి గుప్త ధనం 300 కోట్లకు పైగా వుంటుందనీ అంచనా వేశాడు. భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో శ్రీ బిజూ పట్నాయక్ అలాంటి దొంగ సొమ్ము 1600 కోట్లదాకా వుంటుందని ప్రకటించాడు. నాలుగుచేల కోట్ల దాకా వుంటుందని మరికొందరు చెబుతున్నారు.

అలాదాచిన సొమ్మును బహిరంగ పరచేందుకు అవకాశమిస్తే, నూతన పరిశ్రమల నిర్మాణానికి పెట్టుబడిగా వినియోగ పడుతుందిగదా అని కొందరు గుప్త వ్యాపారులు భారత ఆర్థికమంత్రిని సూచించారట అంటే దొంగ సొమ్మును బహిరంగంగా వినియోగించుకుని లాభం పొందేటందుకు లైసెన్సు యిమ్మని కోరారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి క్రిందటి బడ్జెటు సమావేశంలో తమ మిత్రులైన బడా పెట్టుబడిదారుల కోర్కెను పాక్షికంగా అంగీకరించారు మే 31 అంతమయ్యే లోపున గుప్త ధనంలో నూటికి 60 వంతులు రిజర్వు బ్యాంకులో జమ కడితే తక్కిన 40 శాతం సొమ్ము కల్మషం తొలగి పోతుందనీ, స్వంతదారు స్వేచ్ఛగా బహిరంగంగా వాడుకునే హక్కు లభియంతుందని ప్రకటించారు.

ఆర్థిక మంత్రి ఇచ్చిన గడువు జూన్ ఒకటో తేదీనాటికి ముగిసింది భారతదేశమంతటా కేవలం 51 కోట్ల 80 లక్షల రూపాయలు మాత్రం రిజర్వు బ్యాంకులో జమ కట్టారు. అనగా దీనిలో 30 కోట్లు ప్రభుత్వానికి వన్నుగా దఖలుపుతుంది. మిగతా 21 కోట్ల రూపాయలకు పైగా ఆ సొమ్ము బైటపెట్టిన పెద్దమనుష్యులకు దక్కుతుంది.

ఆర్థిక మంత్రిపై ఒత్తిడి తెచ్చి, గడువును పొడిగించేందుకు కోటీశ్వరులు ప్రయత్నించారు. మే 27 తేదీ వరకు కేవలం 18 కోట్లుమాత్రమే రిజర్వు బ్యాంకులో జమ పడింది. గడువు పెంచరని స్పష్టమయ్యాక చివరి మూడు రోజుల్లోనే 29 కోట్ల హవాయల గుప్త ధనం రిజర్వు బ్యాంకుకు ప్రవహించింది.

ఇలా జమకట్టిన 1900 మందిలో హెచ్చుమంది చిన్న, మధ్యరకం నిల్వదారులు మాత్రమేనని తెలుస్తోంది అసలు పెద్ద తిమింగలాలు దిగమ్రింగిన సొమ్మును జీర్ణించుకోగలమన్న ధీమాలో, కాంగ్రెసు ప్రభుత్వ చేతగానితనం యెడల సంపూర్ణ విశ్వాసంతో కూడబెట్టిన గుప్త ధనాన్ని బైట పెట్టలేదని తెలుస్తోంది.

ఆర్థికమంత్రి కృష్ణమాచారి ఎంత గుప్తధనం దేశంలో వుందని అంచనా వేస్తున్నారో తెలియదు గడువులోపల ఎంత బయటపడుతుందని ఆశించారో సూచించలేదు. మిగిలిన గుప్తధనం పెకలించడానికి, పన్నులెగవేసినకోటీశ్వరులపై ఏమిచర్యలు తీసుకుంటారో ఇంతవరకు ప్రకటించలేదు.

కాగా లింక్ పత్రిక కథనంప్రకారం గడువు లోపల బయట పడిన గుప్త ధనం మొత్తం ప్రభుత్వ వర్గాలను సంతృప్తి పరచలేదట మిగతా దొంగ సొమ్మును బయటకి తీసేందుకు పోలీసు దాడులను, సోదాలను తీవ్రతరం చేయవచ్చని వ్రాసింది.

ఏమైనప్పటికి గుప్త వ్యాపారుల దొంగసొమ్ము చెడు ప్రభావం సమాజజీవితంలో నరనరాన వ్యాపించింది లైసెన్సులు, కంట్రాక్టులను సంపాదించటంలో ప్రభుత్వాధికారులను లోబరచుకొనడానికి కోటీశ్వరులు గుప్తధనం వాడుతున్నారు. నగరాలలో ఇల్లు అద్దెకు తీసుకోవాలంటే రకీదు లేకుండానే వేలకొలది రూపాయల పగిడీ సొమ్ము చెల్లించవలసి వస్తోంది సినిమా తారలకు ఇచ్చే సొమ్ములో హెచ్చుభాగాన్ని గుప్తధనం రూపంలోనే బడా పెట్టుబడిదార్లు చెల్లించుతున్నారు. ఇలాగే ఆర్థిక లావాదేవీలలో అనేక వక్రమార్గాలను ప్రవేశపెట్టడానికి గుప్తధనం కారణమవుతోంది.

చీకటి వ్యాపారానికి, సమాజమంతటినీ కలుషితం చేయడానికి వినియోగించబడుతున్న గుప్తధనాన్ని అంతటినీ బయటకి లాగితేనే ప్రభుత్వ పరువు నిలుస్తుంది. పన్నులు ఎగవేసే కోటీశ్వరులను, గుప్త వ్యాపారులను స్వేచ్ఛగా వదిలితే, బడా పెట్టుబడిదారుల యెడ ప్రభుత్వానికున్న పక్షపాతమని కారణమని తేటతెల్లమవుతుంది. అవినీతి, దొంగవ్యాపారం పెంపొందడాన్ని ప్రభుత్వమే ప్రోత్సహించినట్లవుతుంది.

కేంద్ర ప్రభుత్వశాఖలక్రింద ఉన్న ఉద్యోగులకు కూడా బోనస్

ప్రవేశపెట్టాలని విజయవాడ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్, నాల్గవ తరగతి పనివారల సభలో శ్రీ జోశ్యభట్ల సూచన

విజయవాడ, జూన్ 5

ప్రభుత్వరంగంలోని అనేక పరిశ్రమలలో ఉద్యోగులకు బోనసులు యిస్తున్నప్పుడు ప్రభుత్వ శాఖలక్రింద ఉన్న వ్యవస్థలలో ఉద్యోగులకు ఎందుకు ఈ సౌకర్యాన్ని నిరాకరించాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ, అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ పనివారల సంఘం లైన్‌స్టాఫ్, నాల్గవ తరగతి పనివారల విజయవాడ శాఖ మహాసభను ప్రారంభిస్తూ ప్రశ్నించారు.

హిందూస్థాన్ మెషిన్ టూల్స్, ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ రిజర్వుబ్యాంకు మొదలైన ప్రభుత్వ రంగంలోని ఉద్యోగులకు ఈ విధంగా బోనసు యిస్తున్నదనీ, అందుచేత పెద్ద యెత్తున లాభాలు పొందుతున్న తంతి తపాలా, రైల్వే మున్నగు శాఖలలోని వారికి బోనసు నిరాకరించడంలో ఎంత మాత్రం న్యాయం లేదని ఆయన అన్నారు.

విజయవాడ టెలిఫోన్ ఎక్చేంజి ఆవరణలో మే 30 వ తేదీన ఈ సభ జరిగింది.

ఆయన తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు.

"చైనా-పాకిస్తాన్ దాడుల ఫలితంగా దేశం పెద్ద ప్రమాదానికి గురైనది. కార్మిక వర్గం సమైక్యతతో దేశం ప్రతిష్టనూ, సమగ్రతనూ కాపాడేందుకు సిద్ధంగా వుండాలి. కార్మిక వర్గం యిందుకోసం అవసరమైన త్యాగానికి సిద్ధంగా వుండాలి" అని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ ఆర్థిక విధానాల ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి నానాటికీ క్షమిస్తున్నది. కార్మికుల నిజవేతనాలు కనిష్ఠ స్థాయికి దిగజారాయి. నిత్యావసరాలు పొందే గ్రామీణ ప్రజలు కడగండ్లకు అంతులేకుండా పోయింది. రాష్ట్ర పర్యేసుల్లోనూ, కేంద్ర పర్యేసుల్లోనూ, ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో సర్వత్రా పనిచేస్తున్న పనివారంతా ఉమ్మడిగా కలిసి అధిక ధరలను అరికట్టేందుకు పోరాడాలి. ఆ విధంగా చేయకపోతే బోనస్‌కు పూర్తిగా మనమనే విధాన హాస్యాస్పదమైపోతుంది. కార్మికులు, ఉద్యోగులు గట్టిగా నిలబడి పోరాడితేతప్ప స్వల్పమైన సౌకర్యాలు కూడా రాబట్టుకొనడం సాధ్యం కాదనే విషయం యిటీవలి అనుభవాలద్వారా రుజువైంది. అంతమాత్రమే కాదు, ప్రభుత్వం గుత్త పెట్టుబడిదారీ వర్గాలనూ, ఆ వర్గాల ప్రయోజనాలనూ అభివృద్ధిపరుస్తూవుంది అని చెప్పి బోనసకమిషన్ సిఫార్సులను ప్రభుత్వం తారుమారుచేసినతీరును ఆయన వివరించారు. తమ అతికనీస ప్రయోజనాలపై సైతం ప్రభుత్వం జరుపుకున్న యిలాంటి దాడులను కార్మిక వర్గం గట్టిగా తిప్పికొట్టాలని హెచ్చరించారు.

తంతి - తపాలా, రైల్వేలు మొదలైన చోట్ల లాభకరమైన పరిశ్రమల్లో బోనస్ డిమాండు చేయడం అవసరమని కేంద్ర ఉద్యోగులనాయకులో కొందరు గుర్తిస్తున్నారు. ఇది హర్షించదగిన విషయం. హిందుస్థాన్ యంత్రపరికరాలు, ఇండియన్ టెలిఫోన్ వంటి ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పనివారికి బోనసు లభిస్తుండగా ప్రభుత్వశాఖల పరంగా నిరహింపబడుతున్నంత మాత్రాన మరికొన్ని పరిశ్రమలకు బోనస్ నిరాకరించటం వింతైన విషయం అని ఆయన అన్నారు.

కేంద్ర ఉద్యోగుల పని పరిస్థితులూ, వ్యాంకింగ్ పరిశ్రమలోని పనివారి స్థితిగతులూ అయన పోల్చిచూచారు. వ్యాంకింగ్ పరిశ్రమను జాతీయం చేయాలని కోరారు.

కార్మికులు తమ నిజ వేతనాల స్థాయిని కాపాడుకో గలిగితే తప్ప, వారు దేశాన్ని రక్షించలేరు. యుద్ధ సమయంలో సైనికులు నిరంతరం పోరాడగలరంటే దేశంలో కార్మిక వర్గాన్ని మధ్యదళారీ దోపిడీ నుంచి కాపాడాలి. దేశ ప్రయోజనాలను భంగపరిచే దుష్ట శక్తులపై ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలి, అని ఆయన డిమాండు చేశారు.

దేశరక్షణ కృషిలో కార్మికవర్గం

దేశరక్షణకోసం, కార్మికవర్గం ప్రభుత్వాన్ని నిర్బంధించడానికి సిద్ధంగా వుంది. అయితే తమ నిజవేతనాల స్థాయిని కుదించనూ, తమ జీవిత పరిస్థితి అధ్వాన్నం చేయడాన్ని ప్రతిఘటించి తీరుతుంది. ప్రభుత్వం చేత కార్మిక అనుకూల చట్టాలనూ, విధానాలను అమలు జరిపించేటందుకు కార్మిక వర్గం నిర్విరామంగా పోరాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆతరువాత యూనియన్ సర్కిల్ ఉపాధ్యక్షులు శ్రీ సి. సూర్యనారాయణ ప్రసంగించారు.

"1961 లో నాగపూర్‌లో జరిగిన సమితి సమావేశంలో తంతితపాలా ఉద్యోగుల యూనియన్ దరల పెరుగుదలకు సూటికినూటపాళ్ళు కరువు భత్యం డిమాండు చేస్తూ తీర్మానించింది. అయితే యింతలోనే చీనదేశపై చైనా దురాక్రమణ వార్త వచ్చింది. పనివారు దేశభక్తియుతంగా తాత్కాలికంగా తమ ఆందోళన వరమించుకున్నారు. లక్ష రూపాయల మొత్తాన్ని దేశరక్షణ నిధికి సమర్పించారు. కార్మిక వర్గం యావత్తూ తంతితపాలా కార్మికులూ దేశరక్షణ కృషిలో అగ్రభాగాన నిలవడానికి ఎల్లప్పుడు సిద్ధంగానే వున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి యేర్పడినాగాని ప్రభుత్వంతో హృదయపూర్వకంగా సహకరించగలరు. అయితే, ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక విధానాలను పరిత్యజించినపుడు కొయతున్నారు. అని ఆయన అన్నారు.

1958-59 లో విజయవాడలో యూనియన్ రాంధ్ర ఏర్పడి దినదినాభివృద్ధి చెందుతున్నదని ఆయన చెప్పారు.

తృతీయశ్రేణి ఇంజనీరింగ్ యూనియన్ డివిజన్ కార్యదర్శి శ్రీ శ్రీరామనం మహాసభకు సందేశమిచ్చారు.

తీర్మానాలు

దేశంపై చైనాసుంచిగానీ పాకిస్తాన్ నుంచిగాని దురాక్రమణ జరిగితే ఉద్యోగులు దేశభక్తులుగా, హృదయపూర్వకంగా, ప్రభుత్వానికి అండగా నిలవగలరని మహాసభ తీర్మానించింది.

దోరగిన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ మహాసభ మరో తీర్మానం ఆమోదించింది.

కొత్త కార్యవర్గం

ఈ క్రింది వారితో మహాసభ నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

అధ్యక్షులు: శ్రీయు. జనార్దనం, ఉపాధ్యక్షులు: శ్రీ కె. సర్వేశ్వరరావు. కార్యదర్శి: శ్రీ ఎ. జె కోమణి. సహాయ కార్యదర్శి: శ్రీ కె. జె. వెల్లెస్లీ. కోశాధికారి: శ్రీ వి. సుబ్బారావు. ఆర్గనైజింగ్ సెక్రటరీ: శ్రీ కె. జగన్నాథం. సభ్యులు: శ్రీయుతులు యల్. సి. హెచ్. సత్యం, పి అప్పారావు, పి. నాగేశ్వరరావు, కె సుబ్బారావు, జి. రామకృష్ణరావు, యు. వెంకటేశ్వరరావు, వి సూర్యనారాయణ, జగయ్యపేట నూజివీడు, డి. యిటికెరియర్ చేతనల నుండి ఒక్కొక్క సహాయ కార్యదర్శిని నామినేట్ చేసే అధికారం కార్యవర్గానికి యిచ్చారు.

విజయవాడ 30వ వార్డు యువజన సంఘ సమావేశం

విజయవాడ, జూన్ 6

విజయవాడ 30 వ వార్డు యువజనసంఘ సర్వసభ్య సమావేశం శ్రీ యల్లమందయ్యగారి అధ్యక్షతన నేటిరాత్రి జరిగినది. సమావేశమునకు 60 మంది సభ్యులు హాజరయినారు. పట్టణయువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నంగారు నేటి ప్రపంచ పరిస్థితులను గూర్చి, రాష్ట్ర యువజన మహాసభలను గూర్చి వివరించారు. మహాసభ నిధి వసూళ్ళను విజ్ఞప్తి చేయగానే, అక్కడి కక్కడే 80 రూపాయలు వాగ్దానాలు చేశారు. వాగ్దానాలు మొత్తంగా 250 రూపాయలు వసూలు చేయబడుచు, ప్రదేశ్ మహాసభల సందర్భంలో 13 వ తేదీన జరగబోయే గొప్ప ప్రదర్శనలో హెచ్చు మంది యువతీ-యువకులను పాల్గొనేలా ప్రయత్నించవలసినదని నిర్ణయించారు.

భారత రక్షణకు పంజాబ్ సంసిద్ధత

ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ సంగం

అంబాలా, జూన్ 5

దేశరక్షణకు ఇక్షణాజాగా వుంటున్న సాంప్రదాయాన్ని పంజాబ్ యెల్లప్పుడూ నిలబెట్టుకుంటుందని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ అన్నారు.

ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన భారత భూభాగాన్ని ఆక్రమించడం ద్వారా చైనా, పాకిస్తాన్ దేశాలు శాంతికాముక దేశమయిన భారత్ పై సవాల్‌విసిరాయని భారతదేశం పాకిస్తాన్ దేశంతో శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరుతున్నదనీ, అయితే దీనికి వ్యతిరేకంగా పాకిస్తాన్ భారత భూభాగాన్ని ఉల్లంఘిస్తున్నదని ఆయన అన్నారు. చివరివరకు భారతదేశం పోరాడగలదని శ్రీరామ కిషన్ అన్నారు.

కుల, మత, వర్గ, పక్ష విపక్షతలు లేకుండా పంజాబ్ ప్రజలు ప్రభుత్వానికి తమ సహాయ సహకారాలను అందజేయగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. 5 వందలమంది పారశాలల విద్యార్థులు యిక్కడ పూలదండలు జరిపారు. పరిహద్దు రక్షణ నిధికి 75 బ్రాన్సిస్టర్లను రామకిషన్ బహూకరించారు. వీటిని అంబాలాజిల్లా పరిషత్ యిచ్చింది. అంబాలాజిల్లా పాఠశాల విద్యార్థులు పోగుచేసిన 65 వేల రూపాయలను దేశరక్షణ నిధికింద యిచ్చారు.

భారత ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్ గ్రీస్‌లో 5 రోజులు పర్యటించడానికి, యీనెల 6 న ఆంకారానుంచి బయలుదేరుతారు.

* * * *

ఇంట నగరాలలో హోల్‌సేల్ ధరలను 8 నుండి 20 యూనిట్లకు ఆంధ్ర ప్రభుత్వం పెంచింది.

శ్రీ డాంగే విజ్ఞప్తి

[1 వ పేజీ తరువాయి]

కనీసం ఒక్క నిమ్మకాయ మిల్లును కూడా నెలకొల్పలేదు. ధాన్యసేకరణ విఫలమైంది. ఆహార కార్పొరేషన్ తన ధనాన్ని, కార్యాలయాన్ని కూడా బోగస్ వ్యాపారులకే అప్పగించింది.

ప్రస్తుతం ఈ బోగస్ వ్యాపారులు తమ సొంత దొంగడబ్బు సంచులతోనే కాకుండా, కార్పొరేషన్ కు ఏజంట్లుగానూ - రెండు అయుధాలతో మార్కెట్లో ప్రవేశిస్తున్నారు. గుత్తవ్యాపారస్తులు ఇప్పటికే వంటనంతా తిగి చేజిక్కించుకున్నారు.

ధరలు తగ్గుముఖాలేవు వంటలు ఇప్పుడే రావడంమూలంగా అని ఇంకా ఆకాశానికంటి పెరగకూడదు ఇటీవల సంజాబ్ మార్కెట్లో చేసినవిధంగా దళారీవ్యాపారులు కొనుగోలును నిలుపుదలచేసి అక్కడక్కడ ధరలు తీవ్రంగా పడిపోయేటట్లుకూడ చేయగలుగుతున్నారు.

సంక్షోభం తీవ్రమయ్యేసూచన

ప్రస్తుతం కనుజ్‌కోట రంగంలో నిస్తబ్ధత ఉన్న విధంగానే తిండిగింజలరంగంలో కూడా నిస్తబ్ధత వున్నది. అయితే అంతరంగిక శత్రువులూ, బాహ్యశత్రువులూ అయిన పోరాటాన్ని విరమించనూలేదు, ఓడిపోనూలేదు.

గత పెప్టెంబరులో లాగానే ఈ సెప్టెంబరు ఆ ప్రాంతంలో ఆహార సమస్య తీవ్రతరం కావాలనుకున్నది. దీనికి వ్యతిరేకంగా పోరాడడానికి మనం సన్నద్ధం కావాలి.

తిండిగింజలకోసం గత సంవత్సరం కొన్ని దాడులుజరిగాయి. అయితే, పోరాటంలో ఎక్కువ భాగం ప్రభుత్వకార్యాలయాలు దుకాణాలు రూపంలోనూ, సత్యాగ్రహ ఉద్యమరూపంలోనూ జరిగింది. వేలాదిమంది అరెస్టు అయ్యారు. ప్రజా ఉద్యమం మాత్రమే ప్రభుత్వాన్ని లొంగదీసి కొంతసౌకర్యం కలిగించేలా చేసింది.

మనం తిరిగి అలాంటి పరిస్థితినే కలుగనిస్తామా? ప్రజలను ఆకలిబాధలకు ఎర చేస్తామా?

ప్రభుత్వమీదా, మంత్రుల వాగ్దానాలమీదా మనం ఆధారపడరాదు. ఎందుకంటే మంత్రులు వ్యాపారస్థులనూ, దళ్లవాళ్ళపాలుడనూ ప్రోత్సహించేవారు, వారు కావాలనే బాహాటంగా పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మిస్తున్నారు. అందువల్ల వారు ధాన్యాలను తీసివేయడం, ఆహారధాన్యాల బోగస్ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడం, దళ్లవ్యాపారులకూ దొంగ నిల్వదారులకూ కేంద్రాలైన మిల్లులను పిండి మిల్లులను స్వాధీనం చేసుకోవడం.

గ్రామ సీమల్లో వ్యవసాయదారులుగానూ, వ్యాపారులుగానూ ఉన్న ధనిక కాంగ్రెసువాదులు భారతదేశ అభివృద్ధికి దోహదపడుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థకు చైతన్యవంతమయిన పునాదిగా వున్నారు. పెరుగుతున్న ఆర్థికపారిశ్రామికగుత్త పెట్టుబడిదారీ వర్గంతో సంపర్కాల మూలంగా ఒకవైపు దెబ్బతింటున్నప్పటికీ వీరు ఈ పునాదిగానే వున్నారు.

రాబోయే నాలుగవ పంచవర్ష ప్రణాళికను గురించిన సుదీర్ఘ వాగ్దానాల మత్తుమందును కాంగ్రెస్ ఎరిచ్చాస్తం చేస్తున్నది. ఎరువులు, నీటి వనరులు, ట్రాక్టరు పూరుపంస్కరణలను పూర్తిచేయడం, లారీ పరిశ్రమలు, ఇతర పెద్ద పెద్ద బృహత్ పథకాలను అరచేతిలో స్వర్గాల్లా చూపుతున్నారు.

ఈ వాగ్దానాల పట్ల ప్రజాసామాన్యానికి నమ్మకం కలిగిందడానికి బోగస్ దేశమైన సోవియట్ యూనియన్‌లో దక్కనివ్వకుండా చేసుకున్నారు. భారత దేశం తన కాళ్ళపై తాను నిలబడేందుకు సహాయం చేయడానికి సోవియట్ పక్షమా ఎద్దాం వున్నదని ప్రతి ఒక్కరూ ఎరుగుదురు.

అయితే ఈ ఉదారమైన సహాయం మంతా ఆహార సమస్యనూ, ప్రజా జీవిత సమస్యలనూ పరిష్కరించ జాలదు ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థ మీద స్వారీ చేస్తున్న అభివృద్ధిరోధక గుత్తపెట్టుబడిదారులూ, విరంకుశ అధికారులు, మంత్రిసత్తములూ, సోవియట్ యూనియన్‌లోనూ సోషలిస్టు దేశాలలోనూ చేసుకున్న ప్రతిమంచి ఒప్పందాన్ని నిష్ఫలంచేస్తున్నారు. పామాయ్యాడంలోనూ సహాయసంపాదనలోనూ చేతులుకలపటంద్వారా, సోషలిస్టు శిబిరంతో మైత్రిని చేస్తున్నప్రతి దశనూ నిష్ఫలం చేస్తున్నారు.

అందువల్ల ఆహారానికై పోరాటానికి ఇప్పటి నుండి సన్నద్ధం కావాలి. ఇప్పటి నుండే ఈ పోరాటానికి సరకం చేసుకోవాలి. అన్ని రాజకీయ పార్టీలూ, కార్మిక కర్షక సంఘాలూ, తదితర ప్రజాసంస్థలన్నీ సమైక్యంగా ఈ పోరాటాన్ని దూసుకొందించాలి. మనం ఈ ఆహార రంగంలో జయించాలి పక్షంలో పాకిస్తాన్ రంగంలో కూడా ఓడిపోతాము.

అమెరికా గోధుమలతో నీ పొట్టనింపుకో వద్దు, కానీ అదే అమెరికా టాంకులు శత్రుపక్షంనుండి నీ తలలను ఎగిరగొడుతున్నాయి అని కవి, దాపులమీదనే సామ్రాజ్యవాదం ఎరిచిపెట్టుతుంది. అందువల్లనే స్వాతంత్ర్యమ్, దేశరక్షణంతైన మన పోరాటం.

ప్రభుత్వ వైఫల్యం

దేశంలో 36 800 బియ్యం మిల్లులున్నాయి. లక్షల కొలది దున్నుల ధాన్యపుంట వాటికి అందుతుంది. వీటిలో సగభాగం. దేశంలో అన్నిటికన్నా పెద్ద ధాన్యపుంట ప్రాంతాలైన ఆంధ్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళరాష్ట్రాల్లోనే ఉన్నాయి.

ఆహార సంక్షోభానికి ప్రధాన కారకులైన మిల్లర్లు, ప్రత్యేకించి వీరికి బడా మిల్లర్ల కార్యకలాపాలను అదుపులో పెట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

దేశంలో 145 రోలర్ ఫ్లోర్ మిల్లులు ఉన్నాయి ఇవి సంవత్సరానికి 20 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి. ఇవి ఆహార రంగంలో కొరత తెచ్చిపెట్టే మరికొన్ని ఇతర కేంద్రాలు.

వ్యాపారస్థులు, విరంకుశ అధికారులు, కొంతమంది మంత్రులు సహాయ సహకారాలతో గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన విధానాలన్నింటినీ ఓడించిన ఆహార ధాన్యాల బడా వర్తకులు. బోగస్ వ్యాపారులూవున్నారు. వీరిని మరొక మూరా ఈ మూరా మనకూడా పట్టాలి.

ప్రజా పోరాటాలు

అందువల్ల సంగ్రామ సమితులు దేశవ్యాప్తంగా ప్రజా సమీకరణగావించడం అవసరం. దొంగ నిల్వలను బయటికి లాగడానికీ, ధరల పెరుగుదలను ఎదుర్కొనడానికీ, సంపిజీకీ, ప్రజా ఏజన్సీలను ఏర్పరచడానికీ, ద్రోహులను శిక్షించేందుకూ వేలాదిమందితో వాలంటీరు దళాలను నిర్మించి పోరాడటానికి సన్నద్ధం చేసేందుకు ఇప్పటి నుండే కార్యక్రమం ప్రారంభించారి.

ప్రజాసీకం గత సంవత్సరంకంటే ఈసారి అత్యంత తీవ్రమైన, నిర్మాణాత్మకమైన, పోరాటాలు నడపాలి. ధరలను నివారించడం తగ్గించి, బడా వ్యాపారుల - లక్షాధికార్ల దుష్టదర్యాలను ఎదుర్కొని వారిని ప్రజా కోర్టులో శిక్షించి, ప్రజలకు న్యాయం కలుగుచేసేందుకు ప్రజాసీకం సన్నద్ధం కావాలి.

ప్రజాస్వామ్య రక్షణకోసం, ప్రజల ఆహారం కోసం కొనసాగించే ఈ పోరాటానికి సరకం చేసుకొనడానికి ప్రజాసీకమంతా సమైక్యం గావాలి. విడివడివున్న పోషలిస్టు శక్తులన్నీ ఈ పోరాటానికి సమైక్యతతో సన్నద్ధం కావాలి.

గత పెప్టెంబరు పరిధంగా అవసరీయత అసంపటితమైన అసంతృప్తి, ఈ పెప్టెంబరులో వుండరాదు. ఇప్పటి నుండే చైతన్య పూరితమైన, సాహసోపేతమైన, సమగ్ర నిర్మాణ వ్యవస్థను రూపొందించాలి. అప్పుడు మాత్రమే మనం కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించగలం. దేశాన్ని ప్రజలను రక్షించగలం.

అప్పుడు మాత్రమే ప్రజాసీకం కొత్త పంథను నేటిలా అధికారభవనాలకోసం కాకుండా తమకోసమే మామూలు చేసుకోగలదు.

(జూన్

హనుమాన్ జంక్షన్ లో దొంగతనం

3 వేల నగల అపహరణ

అన్నవరం, జూన్

నిన్న రాత్రి ఇద్దరు గల ఒక రైస్‌మిల్ కాంట్రాక్టర్ శ్రీ సుంకర సీతా రామాంజనేయులుగారి గృహంలో దొంగలు పడి సుమారు 3 వేల రూపాయలు విలువగల బంగారం మొదలగు వస్తువులను దొంగిలించుకొనిపోయారు.

కిటికీ చువ్వలను వంచి గృహంలో ప్రవేశించి ఈ దోపిడి జరిపారు. పెదపాడు పోలీస్ స్టేషన్ అధీనంలో ఈ అన్నవరం జంక్షన్ గలదు. తత్గ్రామంలో క్రితం కూడా అనేక దొంగతనాలు జరిగాయి. కాని నేరస్థులు ఈ దొంగతనాలు అధికమవుతున్నాయి. కాని పోలీసువారు ఈవిషయంలో తగు చర్యలు తీసుకొనక పోవడం మూలంగా ఈ దొంగతనాలు అధికం అగుటకు హేతువని ప్రజాసీకం భావిస్తున్నారు. పాలకాంశంనుండి ఈ పెంటలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర హోం మంత్రికి పలుమార్లు విజ్ఞప్తి చేయటం జరిగింది. కాని నేటికి ఇచట పోలీసు స్టేషన్ ఏర్పాటు ఉండలేదు. దొంగల భయంమూలంగా ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

తిరుపతి మునిసిపాలిటీ గడువు పొడిగింపు

కమ్యూనిస్టు నాయకుని నిరసన

తిరుపతి, జూన్ 5

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం (1965) సెక్షను 380 ప్రకారం తిరుపతి మునిసిపల్ కౌన్సిలును గత మే 22 వ తేదీ నుండి రద్దుపరచి, స్పెషలు ఆఫీసరును నియమి చవలసియుంటి. కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టాన్ని పుల్లంఘించి 30-9-65 వరకు మునిసిపల్ కౌన్సిల్ జీవిత వ్యవధిని పొడిగించింది.

స్పెషల్ ఆఫీసరును నియమించియుంటే పాలకవర్గముయొక్క అధికార దుర్వినియోగం సంభవించుటకు అవకాశముండు వుండేదికాదు.

ప్రస్తుత పరిస్థితుల్లో మునిసిపల్ పాలకవర్గం నిల్పులనిధిగా ప్రవర్తించగలదని తెలియజేస్తూ, చిత్తూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు స్థానిక మునిసిపల్ వర్కర్సు యూనియన్ నాయకుడు శ్రీ డి. జగన్నాథం గారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం పంపారు.

పుత్తరుపును పునఃపరిశీలించి స్పెషల్ ఆఫీసరును నియమించవలసినదిగా అందులో కోరబడింది. మెమోరాండం ప్రతులను శ్రీ పిల్లుమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ వాపిలాల గోపాలకృష్ణయ్యగార్లకూడా పంపారు.(వి. వి.)

కాకినాడలో నడపుర్తి సూరమ్మ అనే ఆమె తనయింటి పెరడులో మందంమీద ఒంటరిగా నిద్రిస్తుండగా మే 30 నర్మాత్రి ఎవరో మెడమీద నరికి కత్తితో పొడిచివేశారు. ఆమె వయస్సు 70 సం॥ సుమారు రు. 5000/- లు విలువచేసే నగలు దొంగిలింపబడినట్లు తెలుస్తోంది. బూసీ, జక్కీ అనే పోలీసు కుక్కలను నేరపరిశోధన నిమిత్తం హైదరాబాదు నుంచి తెప్పారు.

కేరళలో 'డిటెన్యూల విడుదల దినం'

జూన్ 20 న జరపడానికి

కేరళ కర్షక సంఘం నిర్ణయం

తిరువనంతపురం, జూన్ 5

కేరళరాష్ట్ర వ్యాపితంగా ఈనెల 20 న 'డిటెన్యూల విడుదల దినాన్ని' జరుపవలసిందిగా కేరళ కర్షకసంఘం పిలుపు నిచ్చింది.

కేరళ కర్షకసంఘ తాత్కాలిక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఉమ్మడిగా నేడొక సంయుక్త ప్రకటనచేస్తూ, ఆ రోజు ప్రదర్శనలు, బహిరంగ సభలు జరపాలనీ, ఈ సభల సమావేశాలలో ఆమోదించిన తీర్మానాలను కేంద్ర హోంమంత్రికి, కేరళ గవర్నరుకు పంపించాలనీ తెలియజేశారు.

డిటెన్యూలను కోర్టులలో విచారణ జరిపించాలని, లేక వెంటనే విడుదల చెయ్యాలనీ ప్రకటనలో తెలియచేస్తూ డిటెన్యూల కుటుంబాలకు ఆలవెన్సులు కూడా ఇవ్వాలని తెలియజేశారు.

పాక్ దురాక్రమణను ఖండిస్తూ స్వతంత్ర పార్టీకార్యవర్గతీర్మానం

మద్రాసు, జూన్ 5

నేడిక్కడ సమావేశమైన స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గం రాన్‌కచ్ ప్రాంతంలో పాకిస్తాన్‌చేసిన దురాక్రమణను ఖండిస్తూ యీ విషయంమీద వున్న భారత వైఖరిని సమర్థించింది. రాన్‌కచ్‌ప్రాంతంలో యథాపూర్వస్థితి నెలకొనాలని తీర్మానించింది.

1959 - 60 ఒప్పందాలకు వ్యతిరేకంగా పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందనీ, యీ సంవత్సరం మొదటి నుండి పాకిస్తాన్-భారత దేశాలమధ్య సంబంధాలు మరీ ఆందోళనకరంగా వున్నాయనీ, జాతీయ కార్యవర్గం తీర్మానించింది.

రష్యానాయకులకు పాకిస్తాన్ ఆహ్వానం

రావల్పిండి, జూన్ 5

సోవియట్ యూనియన్ అధ్యక్షులు అనస్తాస్‌మికోయాన్, ప్రధాని కోసిగిన్‌లను తమ దేశం సందర్శించవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం ఆహ్వానించినట్లు నేడిక

గ్రామ పంచాయతీలలో కొన్ని తరగతుల ఉద్యోగుల జీతాల హెచ్చింపు

కొత్తస్కేళ్లు 1959 అక్టోబరు 1 నుండి అమలులోకి రాగలవని ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జూన్ 5

గ్రామ పంచాయితీల్లోని కొన్ని తరగతులపనివారల వేతనాలస్కేళ్ళను రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం సవరించింది. ఈ వర్గాలవేతనాలను లోగడ సవరించి ఉండలేదు. ప్రస్తుతం సవరించిన జీతాలు1959 అక్టోబరుఒకటవ తేదీనుండి అమలులోకి వస్తాయి.

దీని వలితంగా గ్రామ పంచాయితీలలో పనిచేసే గుమస్తాలు, బిల్లు కలెక్టర్లు, మెటర్నీటీ అసిస్టెంట్లు, మంత్రసానులు, జనన మరణాల రిజిస్ట్రార్లు పంపింగ్ స్టేషన్ డ్రైవర్లు, వాటర్ వర్క్సులోని ఇంజన్ డ్రైవర్లు, వాటర్ వర్క్సు పంపు క్లీనర్లు, పాంపెన్ క్లీనర్లు ఇంజన్ క్లీనర్లు, వైద్యరీ కేర్‌టేకర్, వైద్యరీ అటెండర్లు, తోటమాలీలు, వీధులు, రోడ్లు ఊడ్చేవారు, బండ్లు తోలేవారు, దీపాలు వెలిగించేవారు, అయాలు, మజ్దూర్స్, వాచ్‌మన్ క్లీనర్లప్రయోజనాన్ని పొందుతారు.

వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫారసుల ఆధారంగా 1960 లో మునిసిపాలిటీల, రద్దయిన జిల్లా బోర్డుల, పంచాయితీ పనివారల వేతనాల స్కేళ్ళను ప్రభుత్వం సవరించింది. ఈ స్కేళ్ళు 1959 అక్టోబరు 1 వ తేదీనుండి అమలులోకి వచ్చాయి.

అయితే గ్రామ పంచాయితీలలోని కొన్ని తరగతుల వారివేతనం సవరించబడలేదని, వీటినికూడా సవరించాలని సాంఘిక స్వపరిపాలన శాఖ మాజీ డైరెక్టర్, లోకల్‌బండ్ ఆకౌంట్స్ ఎగ్జామినర్ ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

కీలని పరిశీలించి ఈ తరగతుల జీతాలను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది ఈ సంవరించిన స్కేళ్లు 1959 అక్టోబరు 1వ తేదీ నుండి అమలులోకి వస్తాయి. అప్పటి నుండి పనివారికి రావలసిన బకాయిలను చెల్లించాలి.

కొత్త స్కేళ్ళ ప్రకారం జీతాలను 1959 అక్టోబరు ఒకటి నుండి నిర్ణయిస్తారు. ఒకవేళ ప్రస్తుతం నిర్ణయించిన స్కేళ్ళ ప్రకారం వీరి జీతాలు పనిచేసిన కనీస స్కేలు కంటే తక్కువగా ఉన్న పక్షంలో కొత్త స్కేళ్ళలోని కనీస మొత్తాన్ని నిర్ణయిస్తారు.

ఈ వేతనం నిర్ణయించిన తరువాత అయా దేశ్యవరకూ సర్వీసు గలవారికి ఒక ఇంక్రిమెంట్ బదేళ్ళకు పైగా, పదేళ్ళ లోపూ సర్వీసు గలవారికి రెండు ఇంక్రిమెంట్లు ఇస్తారు. పదేళ్ళకు పైగా సర్వీసుపున్నవారికి మూడు ఇంక్రిమెంట్లు పొందే అవకాశం వున్నది ఈ విధంగా లెక్కగడితే, కొత్త స్కేలు గరిష్ట పరిమితిని మించిన పక్షంలో ఎక్కువగావున్న తేడా మొత్తం"పర్సనల్ పే"గా పరిగణించబడుతుంది.

ఈ స్కేళ్ళలో కొత్తనికావాలో పాతవే ఉంచుకుంటారో నిర్ణయించుకునేస్వాతంత్ర్యం పనివారలకు ఇవ్వబడింది. వారి నిర్ణయాన్ని తెలిపేందుకు జూలై నెల ఆరవ వరకూ గడువు కూడా ఇవ్వబడింది

కొత్తస్కేళ్ళ ప్రకారం ఈ క్రింది మూల వేతనం గలవారు ఈ విధంగా కడుపుభత్యం, అలవెన్సు పొందుతారు.

మూలవేతనం	కడుపుభత్యం
రు. 43 వరకు	30
44-59	34
60-99	36
100-149	38
150-179	40
180-209	43
210-239	46
240-269	53
270-299	58
300-349	60
350-399	65
400 ఆపై	70

అయిదువందలకు పైన జీతం పొందే వారికి రు 75 లు కడుపుభత్యం వుంటుంది

కాంపెన్సేటరీ అలవెన్సులను ఈ క్రింది విధంగా ఇస్తారు.

రు 49 లు వరకూ మూల వేతనం గల వారికి రు 4 లు, 50 నుండి రు 100 వరకూ రు 8 లు, రు 101 లు నుండి రు 200 లు వరకూ రు 10 లు ఇస్తారు.

ఈ వేతనాలు చెల్లింపున కయ్యే అదనపు ఖర్చులో సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. జీతంలో కడుపు భత్యాన్ని నిర్ణయించేది ఉత్తర్వును కూడా త్వరలో జారీ చేయగలదని తెలుస్తున్నది.

కేరళలో రేషన్ హెచ్చింపు జాప్యం

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని ఆందోళన

తిరువనంతపురం, జూన్ 4

కేరళ రాష్ట్రంలో, రోజుకి మనిషికి ప్రస్తుతము యిస్తున్న ఆరు ఔన్సుల బియ్యం రేషనును, హెచ్చుచేయడంలో జాప్యం జరుగుతున్నందుకు, కేరళ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. సి. అబ్రహాం నేడు ఆందోళన వెలిబుచ్చారు.

భారత ప్రభుత్వ సమాచారాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ రోజు ప్రేగ్ చేరుకున్నారు.

శ్రీ చాగ్లా జెక్, యుగోస్లావియా పర్యటన

ఈ నెల 3 వ వారంలో

శ్రీనగర్, జూన్ 5

జెకోస్లావేకియా, యుగోస్లావియా ప్రభుత్వాల ఆహ్వానంపై కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా ఈ నెల మూడవ వారంలో ఆ దేశాలలో పర్యటిస్తారు.

బొంబాయి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికికూడా శ్రీ చాగ్లాను ఆహ్వానించినట్లు తెలియబడుతున్నది.

షెడ్యూల్డ్ కులాల జాతుల జాబితాలపునః పరిశీలనకుసలహాసంఘం

న్యూఢిల్లీ, జూన్ 4

కేంద్ర ప్రభుత్వం, దేశంలో షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డు కులాలకు సంబంధించి ప్రస్తుతం వున్న జాబితాలను పునఃపరిశీలించుటకు ఒక సలహాసంఘాన్ని నియమించింది.

న్యాయశాఖ కార్యదర్శి శ్రీ బి. యన్ లోకూర్ సలహా సంఘానికి అధ్యక్షులు. హోంశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. డి. పాండే సాంఘిక సంక్షేమశాఖకు చెందిన వెనుకబడిన తరగతుల విభాగానికి డైరెక్టరుగా వున్న శ్రీ యస్. మందరం, కమిటీ సభ్యులుగాను, కార్యదర్శిగాను కూడా వుంటారు.

కమిటీ యీ క్రింది విషయాలను పరిశీలించాలి

1. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు సంబంధించి ప్రస్తుతం వున్న జాబితాలపై పునః పరిశీలన కోసమని ప్రభుత్వానికి వచ్చిన ప్రతిపాదనలపై ప్రభుత్వానికి సలహా ఇవ్వాలి

2. ఏదైనా రాష్ట్రంలోగాని, కేంద్ర పాలిత ప్రాంతంలోగాని, ఒక కులంగాని, ఒక జాతిగాని, షెడ్యూల్డు జాతిగాగాని షెడ్యూల్డు కులంగాగాని జాబితాలో పేర్కొనవున్నట్లయితే, ఆ కులం యొక్కగాని, ఆ జాతి యొక్కగాని సభ్యులు అదే రాష్ట్రంలో యితర ప్రాంతాలలో నివసిస్తూంటే, లేక కేంద్ర పాలిత ప్రాంతాలలో నివసిస్తూంటే, అట్టివారిని షెడ్యూల్డు కులము లేక జాతిగా పరిగణించవచ్చునా లేదా? సలహా యివ్వాలి

ఈ కమిటీ తమ నివేదికను, ప్రభుత్వానికి 3 నెలల్లో సమర్పించాలి. ఇప్పటి జాబితాలోని అవందర్భాలు కేంద్రప్రభుత్వదృష్టికి వచ్చుటచే ఈ జాబితాలను సవరించ విళ్ళయింది

ఈ విషయంపై వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలుకూడ కేంద్రానికి అనేక సూచనలు చేసియున్నవి.

విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయులకు శిక్షణ

శ్రీనగర్‌లో శ్రీ చాగ్లా వెల్లడి

శ్రీనగర్ జూన్ 4

కొన్ని విశ్వవిద్యాలయాలలో ఒక సంవత్సరంపాటు ఉపాధ్యాయులకు శిక్షణను ఇప్పించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ, ఈ నిర్ణయాన్ని త్వరలో ప్రారంభించగలమని కేంద్ర విద్యామంత్రి యం. సి. చాగ్లా నేడిక్కడ ప్రకటించారు.

వీరికి యిచ్చే ప్రత్యేక ఉపకారవేతనాలతో పాటు కరెస్పాండెంటు కోర్సులను గూడా ప్రారంభించడానికి నిర్ణయం జరిగిందని శ్రీ చాగ్లా అన్నారు. విద్య పరిశోధన, శిక్షణ జాతీయ సమితి నాలుగవ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చాగ్లా యీ విషయాన్ని తెలియజేశారు. ప్రాంతీయ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో యెక్కువమంది ఉపాధ్యాయులు శిక్షణకై చేర్చుకోనేందుకు తగిన వసతిని యేర్పాటుచేయడం జరిగిందని ఆయనఅన్నారు.

ఈవసతిని రెండు విధాల యెక్కువగా వలసివుందనీ మొదట వారికోసాలను పెంచడం, రెండవది యీ ఉపాధ్యాయులకు ఎంచి శిక్షణ యిప్పించడానికి శిక్షణ కేంద్రాలలో అనువదగిన ఉపాధ్యాయులను నియమించడం అని ఆయన అన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులసంఖ్య యెక్కువలేకపోతే విద్యారంగంలో అభివృద్ధి సాధించలేమని ఆయన అన్నారు.

విద్యా కమిషన్ సూచన

రాష్ట్రంలో విద్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వానికి సలహాలనిచ్చే నిమిత్తం ప్రతి రాష్ట్రంలోనూ, రాష్ట్ర విద్యా సమితులను యేర్పాటు చేయాలని విద్యా కమిషన్ చాటింది. ఇక్కడ జరుగుతున్న విద్యాశాఖ కార్యదర్శుల, విద్యాశాఖ అధికారుల సమావేశం విద్యా కమిషన్ సూచనలపై దర్శన జరిపింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షత వహించారు.

విద్యా రంగంలో వివిధ అంశాలను గురించి తెలిపేందుకు వివిధ స్థాయి సంఘాలను, సాంఘిక కమిటీలను యేర్పాటు చేయాలని విద్యా కమిషన్ సూచన చేసింది. విద్యాశాఖ పరిపాలనా యంత్రాంగాన్ని పరిశీలించి కార్యక్రమ యంత్రాంగంనుండి విడదీసి విద్యాసంస్థల పరిపాలనా పద్ధతులను ఆధారంగా వుండేటట్లు స్వతంత్ర సంఘాలను యేర్పాటు చేయాలని కూడా ఈ విద్యాకమిషన్ తన సూచనలో తెలియచేసింది.

కొండజాతివారి దుండగాలకు పాక్ ప్రోత్సాహం

జమ్ము, జూన్ 4

భారత పౌరులకు వ్యతిరేకంగా ఉపయోగించే మారణాయుధాలను తరలించేందుకై వాయువ్య సరిహద్దుల నుండి కాశ్మీరు కొండల విరమణ రేఖకు దగ్గరగావున్న ప్రాంతానికి పాకిస్తాన్ వారు తీసుకవచ్చిన కొండజాతివారు ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోవున్న గ్రామాలను లూటీ చేస్తూన్నారని వెందరగోళవరుస్తున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. నమూనీ బాగ్ నర్సు గ్రామాలలో యీ కొండజాతి వారికి అడాప్ కాశ్మీర్ దళాల మధ్య సంఘర్షణలు జరిగాయని కూడా తెలుస్తున్నది. ఈ విషయాన్ని యీ గ్రామనివాసులు పాక్ అధ్యక్షునికి, ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షులకు చెలామణి అవుతున్న హుసేన్‌ఖాన్‌కు తెలియచేశారు. కొండజాతివారి దర్శనను అదుపులో పెట్టిందవలసిన పాక్ దళాలు యీ గ్రామాల నుండి వ్రజలనే ఖాళీచెయ్యమని వత్తిడి చేస్తున్నాయి

మైసూరులోని కార్వార్ తాలూకా బొంబాయికి చెందాలట

మహారాష్ట్ర ప్రభుత్వప్రకటన

బొంబాయి, జూన్ 5

మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాల మధ్య సరిహద్దు నిర్ణయానికి ఏర్పాటు కేంద్రంగా తీసుకుంటే మైసూరు రాష్ట్రంలోని కార్వార్ జిల్లా కార్వార్ తాలూకా మొత్తం న్యాయసమ్మతంగా మహారాష్ట్రకు చెందవలసి వుందని మహారాష్ట్ర ప్రభుత్వం నేడిక్కడి విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

కేరళలో :

రాష్ట్రవ్యాపితంగా టాక్సీల సమ్మెకు సన్నాహం

రాజధానిలోనూ, మరో ౮ పట్టణాల్లోనూ గత ౮ రోజులుగా సమ్మె

తిరువనంతపురం జూన్ 5

కేరళ రాష్ట్ర రాజధానిలోనూ మరి ఐదు పట్టణాలలోనూ గత 5 రోజులుగా సాగుతున్న టాక్సీల సమ్మెను శుక్రవారం నుండి రాష్ట్ర మంతటికి వ్యాపింపజేయటానికి నిర్ణయిస్తూ టాక్సీ కార్మికులు నేడొక ప్రకటన కావించారు.

సమ్మెలో పాలొనేవారిలో పెక్కుమంది డ్రయివర్లుగావుంటున్న టాక్సీల యజమానులు కూడా వున్నారు.

మీటర్లను ఏర్పాటుచేయని టాక్సీలఫిట్‌నెస్ సర్టిఫికెట్లను జూన్ 1 నుండి రద్దుచేస్తామని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుకు నిరసనగా టాక్సీ కార్మికులు ఈ సమ్మెను ప్రారంభించారు.

ఈ ఉత్తర్వు ను అమలుపరచటంలో ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నదని టాక్సీ కార్మికులు తమ ప్రకటనలో పేర్కొన్నారు

సమ్మెకు నాయకత్వం వహిస్తున్న "టాక్సీ కార్మికుల బస్సు కార్యాదరణ సమితి" అధ్యక్ష కార్యదర్శులు నేడొక ప్రకటనగావిస్తూ శుక్రవారం నుండి రాష్ట్ర వ్యాపితంగా జరిగే సమ్మెలో లారీలుకూడా పాల్గొంటాయని. వచ్చే సోమవారం నుండి రాష్ట్రప్రభుత్వ సచివాలయ కార్యాలయం ఎదుట టాక్సీ కార్మికులు దైనందినపు సత్యాగ్రహాన్ని ప్రారంభిస్తారని తెల్పారు.

ప్రభుత్వ ఉత్తర్వును పునరాలోచించి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 300 మంది టాక్సీ కార్మికులు నేడు సచివాలయ కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా ప్రదర్శకుల ప్రతి నిధివర్గం అధికారులను కల్సుకొని విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించింది

నాల్గు అంశాల కోర్కెల పత్రం

కార్యాదరణ సమితి ప్రతినిధులు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నాలుగు అంశాల కోర్కెల పత్రాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చామని చెప్పారు అవి ఇవి:

1. మీటర్లను టాక్సీలలో ఏర్పాటు చేసేందుకు 3 మాసాల వ్యవధి కావాలి

2. టాక్సీ యజమానులకు, లేక తాము ఏర్పరచుకునే సహకార సంఘాలకు మీటర్లు కొనుగోలుకు గాను ప్రభుత్వం అప్పులు లేదా సహాయం చేయాలి.

3. మీటర్లను బిగించిన టాక్సీలు రాష్ట్రమంతటా తిరిగేందుకు లైసెన్సు లివ్వాలి.

4. దాపుగాలను హెచ్చించాలి

టాక్సీలలో మీటర్లు ఏర్పాటు చేసేందుకు టాక్సీ యజమానులు లేవ్వరూ వ్యతిరేకం గాదని, అయితే ప్రభుత్వం ప్రకటించిన ధరలకు ప్రస్తుతానికి ఉత్తర్వులైనా లేవ్వరూ మీటర్లను నడుపు చేసే స్థితిలో లేరని. మీటర్లను నడుపుచేసే నష్టాలు చేయటానికి ఉత్తర్వులు నాయకులు మాకు మాటిచ్చారు అని కార్యాదరణ సమితి ప్రతినిధులు తెల్పారు.

గవర్నర్ సలహాదారు వైఖరి

నడివారాయం ముందు టాక్సీ కార్మికులు ప్రదర్శన జరిపేముందుగా కేరళ గవర్నరు సలహాదారు శ్రీ ఆర్. ప్రసాద్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆనవరి మానంలోనే టాక్సీలలో మీటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రకటించిందని, కనుక హఠాత్తుగా ప్రభుత్వం ఉత్తర్వును అమలు జరుపుతున్నదనే వాదన సమంజసం కాదని అన్నారు.

టాక్సీ యజమానులు మీటర్లను బిగించటాన్ని వ్యతిరేకించటంలేదని, వారు అందుపై ప్రభుత్వంనుండి అప్పులు మాత్రమే కోరుతున్నారని ఒక పత్రికా విలేకరి అనగా ఈ విషయంలో బేరసారాలు ఉండకూడదు శ్రీ ప్రసాద్ అన్నారు.

బ్రహ్మపుత్ర వరదలు

మోటారుబోటు గల్లంతు

డిబ్రూగర్, జూన్ 5

బ్రహ్మపుత్రా నదికి ఉధృతంగా వరదలు వస్తున్నాయి నేటి ఉదయం బ్రహ్మపుత్ర వరద మట్టం డిబ్రూగర్ వద్ద ప్రమాదసూచిని మించిపోయింది

ఈ నీటిమట్టం ప్రస్తుతం 342.3 అంగుళాల వరకు అంటే ప్రమాద సూచికన్న 4 అంగుళాలు ఎక్కువగా వున్నదని అధికార వర్తమానంబట్టి తెలుస్తున్నది.

కొండ ప్రాంతాలలో గత ఆరు రోజులుగా కురిసిన భారీవర్షాల మూలంగా ఈ నదికి వరద ఉధృతంగా వస్తున్నది.

డిబ్రూగర్ పట్టణానికి పశ్చిమ ప్రాంతంలో ఉన్న నగర్ భేలియా గ్రామం వరదముప్పుకు గురైంది.

నదికి దిగువగా ఉన్న అనేక గ్రామాలు వరదనీటిలో మునిగిపోయాయి వరదమూలంగా ఈ ప్రాంతంలో ఏ మేరకు నష్టం వాటిల్లినదీ వివరాలు ఇంకా తెలియలేదు

మోటారుబోటు గల్లంతు

డిబ్రూగర్‌లో ప్రయాణిస్తున్న ఒక మోటారు బోటు బ్రహ్మపుత్ర వరదలలో కొట్టుకుపోయింది. దీని ఇంజన్ డ్రయివర్‌తో సహా ప్రయాణీకులు దరూ వరదకు తాళలేక అయినట్లు భావించబడుతున్నది ఈ బోటులోనే ఎంత గాలింపు జరిగినా బోటు జాడలేదు దాని లోని ప్రయాణీకుల జాడలేవీ నేటి సమాచారం వరకూ సమర్పణైనా దొరకలేదు.

వేయికిలోవాట్ల వార్తాప్రసార యంత్రం

భారత్‌కు సోవియట్ సప్లై

మాస్కో, జూన్ 5

సోవియట్ యూనియన్ వేయికిలోవాట్ మీడియం వేవ్ వార్తాప్రసార యంత్రాన్ని రూపాయి చెల్లింపు పద్ధతిపై భారతదేశానికి సప్లయి చేస్తున్నది

ఈ విషయమై ఇటీవలనే ఉభయదేశాల మధ్య ఒప్పందం జరిగింది:

ఈ ప్రసార యంత్రాన్ని భారతదేశంలో నెలకొల్పడానికి ప్రాథమిక ఏర్పాట్లు చేసే నిమిత్తం సోవియట్ సాంకేతికులను భారత దేశం సందర్శనానికి సోవియట్ సత్వర పర్యటన తీసుకొంటుందని తెలుస్తున్నది.

సమీప భవిష్యత్తులోనే ఈ వార్త ప్రసార యంత్ర భారత దేశంలో నెలకొల్పబడుతుందని భావిస్తున్నారు.

రాజస్థాన్‌లో రాగి కర్మాగార నిర్మాణం

న్యూఢిల్లీ, జూన్ 4

రాజస్థాన్‌లో ఫ్రెంచి కన్సార్షియం సహకారంతో నిర్మించే రాగి కర్మాగారానికి సంబంధించిన తాత్కాలిక ఒప్పందంపై వచ్చే వారంలో సంతకాలు జరుగవచ్చునని తెలుస్తున్నది.

కేంద్ర ఉక్కు గనుల ఉపమంత్రి సాధ్ ఫ్రెంచి కన్సార్షియం సభ్యుడు జి నిరికెట్టార్ మధ్య యీ రోజు చర్చలు జరిగిన తరువాత ఈ విషయం తెలిసింది.

మూడవసారి ఖిలాయ్ విస్తరణ: రష్యా అంగీకారం

మాస్కో, జూన్ 5

ఖిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి శక్తిని నాల్గవ ప్రణాళికా కాలంలో దాదాపు 40 లక్షల టన్నుల మేరకు విస్తరింపజేసేందుకు సోవియట్ అంగీకరించింది.

ఇంతకు క్రితం ఈ కర్మాగారాన్ని రెండు సార్లు విస్తరింపజేసిన విషయం పాఠకులకు విదితమే

భారత ప్రధాని శ్రీ నెహ్రూ సోవియట్ ప్రధానితో చర్చలు జరిపిన సందర్భంగా ఈ విషయమై అంగీకారం కుదిరింది. ప్రస్తుత నిర్ణయమైన ఒప్పందం జరిగింది.

ఈవిస్తరణ కార్యక్రమానికితీసుకోవలసిన అదనపు చర్యలను గురించి సోవియట్ సాంకేతిక ప్రతినిధులు భారతీయ ప్రతినిధులతో కలిసి ఈ సంవత్సరమే పరిశీలన జరుపుతారు. ఈ విషయమై సోవియట్ విదేశీ ఆర్థిక సంబంధాల కమిటీ చైర్మన్ స్కాచ్‌కోవ్ భారత ఉక్కుగనుల మంత్రికి రాసిన లేఖలో తెలిపారు.

విస్తరింపజేస్తే ఉత్పత్తిశక్తిని గురించి ఈ లేఖలో నిర్దిష్టంగా పేర్కొనలేదు ఈ విషయాన్ని ఉభయదేశాల సాంకేతికప్రతినిధులు సమావేశమైనప్పుడు చర్చిస్తారు.

రాంచీవద్ద భారతీయప్రభుత్వరంగ కర్మాగార నిర్మాణం సందర్భంలో నమూనాల తయారీలో భారతీయసంస్థలకుకూడా సహకారాన్ని యివ్వగలమని ఈ లేఖలో స్కాచ్‌కోవ్ భారత ప్రభుత్వానికి హామీ యిచ్చారు. ఈ విషయమై భారత ఎర్యటనకు సోవియట్ సాంకేతికులను పంపడానికికూడా ఆయనఈ లేఖలో అంగీకరించారు.

శ్రీ సంజీవరెడ్డి ఇక్కడ నుండి లండన్ బయలుదేరి వెళ్ళబోయే ముందు షెర్మెట్యేవ్ విమానాశ్రయంలో పత్రికలవారితో సంభాషిస్తూ సోవియట్ మిత్రులు మేము కోరినదానికల్లా పూర్తి సహకారమిచ్చారు" అని చెప్పారు. శ్రీ సంజీవరెడ్డికి ఆతిథ్యమిచ్చిన సోవియట్ విద్యుత్ శక్తి మంత్రి పి. యస్. నెపోరొజ్నీ మాట్లాడుతూ. "భారత ఉక్కుగనుల మంత్రి నా ప్రియమిత్రుడు. నేను భారత పర్యటన జరిపిన నాటినుండి ఆయనను ఎరుగుదును. శ్రీ రెడ్డి ఎక్కువకాలం సోవియట్‌లో వుండి మధ్యఆసియా, సైబీరియా, ఉరల్స్‌లో జరిగే అభివృద్ధిని చూడాలని కోరుకున్నాను"అని అన్నాడు.

భారత దేశంలో అనేక విద్యుదుత్పత్తి కేంద్రాల నిర్మాణానికి అమిత ఆసక్తి గలిగిన నెపోరొజ్నీ ఇంకా ఇలా అన్నారు

"మన ఉభయ దేశాల విద్యుత్ వ్యవస్థలను ఏకం చేసే రోజు వస్తుందని నేను ఆశిస్తున్నాను".

ఇది ఎప్పుడు సాధ్యమౌతుందని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా సమాధానమిచ్చారు.

"ఏదో ఒక రోజున ఇది జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. తప్పకుండా మనం జీవించే వుంటాం. వెయిట్ చూడండి."

హిందుస్థాన్ ఉక్కు సమూనాలాభమనుండి 12 మంది నిపుణులు త్వరలో మాస్కోకు వస్తున్నారు బిలాయ్ ఉక్కు కర్మాగార విస్తరణ పథకానికి, బోకారో ఉక్కు కర్మాగార నిర్మాణానికి కావలసిన సమూనా పథకాల తయారీకి సంబంధించి విషయంలో సోవియట్ నిపుణులతో కలసి వారు పనిచేస్తారు.

రుమేనియాలో సేవింగ్సు డిపాజిట్లు పెరుగుదల

బుఖారెస్టు, జూన్ 5

రుమేనియాలో ఇటీవల ప్రజల రాబడి భాగా పెరుగుదలవల్ల అక్కడి సేవింగ్సు డిపాజిట్ల సంఖ్యకూడా బాగా పెరిగింది. జీతాలు తీసుకునేవారి రాబడి 1964 కంటె 16 రెట్లు పెరిగినట్లు వారి కుటుంబ బడ్జెట్లు తెలియచేస్తున్నాయి ఈ పెరుగుదలవల్ల 1959 లో డిపాజిట్టుచేసే రొకానికి యిచ్చారు 54 రెట్లు డబ్బు అదనంగా సేవింగ్సు బ్యాంకులో దాచుకుంటున్నారు.

ద. వియత్నామ్‌లో గెరిల్లాదళాల దాడులు

సైగాన్, జూన్ 5

దక్షిణ వియత్నామ్‌లోని బిన్‌దిన్ రాష్ట్రంలోని ప్రాంతీయ ప్రభుత్వ సేనలపై నేటి ఉదయం వియట్ కాంగ్ గెరిల్లాలు దాడిచేసి 13 మంది సైనికులను హతమార్చారు.

ఈ పోరాటంలో ఇద్దరు ప్రభుత్వసైనికులు గాయపడ్డారని మరో 32మంది కనబడటంలేదని కూడ తెలుస్తున్నది.

ఈ సంఘర్షణలో ప్రభుత్వ సైనికులు ఆయుధ సామగ్రిని, రేడియో సామగ్రిని కూడా కోల్పోయారు.

ఇదే సమయంలో మరో మూడు చోట్ల కూడా వియట్‌కాంగ్ గెరిల్లాలు దాడి సల్పారని వరిగంగా ఒక ప్రభుత్వ సైనికుడు మరణించాడని. 6 గురు గాయపడ్డారని, 10 మంది కనిపించటంలేదని ప్రభుత్వాధికారులు తెల్పారు.

శ్రీ చాలిహా ఆరోగ్య పరిస్థితి

శ్రీనగర్, జూన్ 5

స్వల్పంగా గుండె పోటుతో బాధపడ్డ అస్సాం ముఖ్యమంత్రి శ్రీ పి. చాలిహా మూడు వారాలపాటు విశ్రాంతి తీసుకోవలసిందిగా వైద్యులు ఆయనకు సలహా యిచ్చారు. ఆయన ఆరోగ్య సంతృప్తికరంగా వున్నదనీ వారు చెప్పారు.

యుద్ధ విరమణ రేఖ ఉల్లంఘనలలో పాక్ రికార్డు

ఈఏడు మొదటి 5 మాసాల్లో 1347సార్లు జరిగినట్లువెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 5

కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించడంలో పాకిస్తాన్ రికార్డు సృష్టించింది ఈ సంవత్సరం మొదటి 5 నెలలోనే 1347 సార్లు ఉల్లంఘనలు జరిపింది. గత 14సంవత్సరాలలో జరిపిన ఉల్లంఘనలకు ఈ సంఖ్య దాదాపు సరిపోతుంది.

ఈ విషయాన్ని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు

జమ్మూ-కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ రేఖ పొడవునా పాక్ సైనిక కేంద్రీకరణను సరించిన వివరాలను ఆయన పత్రికలవారికి తెలిపారు.

ఒక్కమే మాసంలోనే పాకిస్తాన్ 331 సార్లు యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించినదని ఆయన పేర్కొన్నారు. యుద్ధవిరమణ రేఖపై కాల్పులుపాల్పడడం దాడులు జరపడం భారతభూభాగంపైనివిక్షణాపాతం కాల్పులు సాగించడం, భారత గస్తీ దళాలపై మెరుపు దాడులు చేయడం కూడా ఈ ఉల్లంఘనలలో భాగమేనని ఆ ప్రతినిధి వివరించారు

పాక్ సైనిక బలగాలుకూడా పాక్ కవ్వింపు దాడులపై తీవ్రమైన దెబ్బ తీస్తున్నాయని ఆయన చెప్పారు.

కాల్పుల్లో నష్టాల వివరాల గురించి తెలుపుతూ ఈ సంవత్సరం మొదటి 5 మాసాలలో జరిగిన ఘటనలలో 84 మంది పాక్ సైనికులు వధింపబడ్డారని 126 గురు గాయపడ్డారని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో భారతీయ సైనికులు 33 మంది మాత్రమే చనిపోయారని 68 మంది గాయపడ్డారని తెలిపారు.

1964 సంవత్సరంలో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టంవాటిల్లింది.ఆసంవత్సరం సంఘర్షణలలో 315 మంది పాక్ సైనికులు వధింపబడ్డారు అదే సంవత్సరం 19 మంది మాత్రమే భారతీయ సైనికులు చనిపోయారు.

ప్రదేశ్ యువజన మహాసభ సన్నాహాలు

పేటపేటనా యువజన కార్యకర్తల కదలిక

మహాసభను మహాకవి శ్రీశ్రీ ప్రారంభిస్తారని ఆహ్వానసంఘ ప్రకటన

విజయవాడ, జూన్ 5

విజయవాడలో జూన్ 11, 12, 13 తేదీలలో జరుగనున్న ప్రదేశ్ యువజన సమాఖ్య చతుర్థ మహాసభ సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి మహాకవి శ్రీ శ్రీ మహాసభను ప్రారంభిస్తారు

విజయవాడలో హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగే ప్రదేశ్ యువజన మహాసభకు సన్నాహాలలో ఇంతవరకు దు. 1500 లు నిధులాయి వచ్చాయి.

పేట పేటలా యువజన కార్యకర్తలు అమితోత్సాహంతో కదలి పని చేస్తున్నారు.

విజయవాడ నగరాన్ని గిన్నటి వరకు అట్టుడికించిన వేడి మందుపెండలు పోయి, చల్లబడడం మహాసభకు శుభ సూచకంగా స్థానిక యువజన కార్యకర్తలు భావిస్తున్నారు.

ప్రదేశ్ యువజన మహాసభ ఆహ్వాన సంఘం ఈనెల 8 తేదీన హనుమంతరాయ గ్రంథాలయంలో ఆహ్వానసంఘ ఉపాధ్యక్షులు శ్రీ బొన్నం వీరభద్రయ్యగారి అధ్యక్షతన సమావేశమై, శ్రీ కె. వి. వలవలిరావు కన్వీనరుగా ఆహ్వాన సంఘాన్ని, శ్రీ యమ్ అంజనేయులు కన్వీనరుగా ప్రచార ఉపసంఘాన్ని శ్రీ వి. కనకారావు కన్వీనరుగా వైజ్ఞానిక ప్రదర్శన ఉపసంఘాన్ని, శ్రీబెల్లంపు శ్రీరాములు కన్వీనరుగా వాలంటీర్ల ఉపసంఘాన్ని, శ్రీ బెల్లంకి సుబ్బారావు కన్వీనర్‌గా మహాసభ ఏర్పాట్ల ఉప సంఘాన్ని నియమించింది.

మహాసభ నిధికి ప్రతిజిల్లా యువజన సంఘం రు. 1000 లు కోటా తీసుకొని ఇంతవరకు రు. 600 లు నిధులాయి వసూలు చేసింది

ప్రతినిధులకు సూచనలు

ప్రతి యాభై మంది ప్రాథమిక సభ్యులకు ఒక ప్రతినిధి చొప్పున మహాసభకు హాజరు కావలసివున్నది. 500 సభ్యత్వం మించని ఏ జిల్లా సంఘం అయినా, కనీసం 10 మంది ప్రతినిధులను పంపినట్లయితే అర్హతను కలిగివున్నది.

ఏ ఏ జిల్లాసంఘం ఎంతెంత మంది ప్రతినిధులు, పరిశీలకులు మహాసభకు వస్తున్నారో వివరాలతో వెంటనే ఆహ్వానసంఘానికి తెలియచేయాలి.

ప్రతినిధులుగాని పరిశీలకులుగాని చెల్లింపవలసిన రుసుం రు 3 లు కాగా భోజనం, వసతి ఉచితం.

13 వ తేదీన విజయవాడలో జరిగే ఊరేగింపులో పాల్గొనడానికి, ప్రతినిధులు, పరిశీలకులు, వాలంటీర్లు తెల్లదుస్తులు జత ఒకటి తెచ్చుకోవాలి.

తిరుపతి మున్సిపల్ పనివారికి పి. ఎఫ్. పింఛన్ స్కీముల

రేడియో

మంగళవారం, జూన్ 8

శక 1887 ★ జ్యేష్ఠ 18

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం - ప్రసార విశేషాలు: 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని - రంగనాథ్ వసంత: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 దినరంగం: 7-30 పల్లెటూరి సమాచార్: 8-00 ఆం. వా: 8-15 ప్రాంతీయ: 8-30 హోలేటి వెంకటేశ్వర్లు: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ రిలే: 1-00 వనితావాణి: 1-30 గానసుధ: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 విశ్వ సంగీతం: 7-45 హైదరాబాద్ రిలే: 8-00 ఉదయమురళి: 8-15 లలితసంగీతం: 8-30 హోలేటి వెంకటేశ్వర్లు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 అంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 హిందీకథ: 10-30 ఆం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా: 6-45 వి. రిలే: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం-భక్తి పాటలు: 7-30 వేణువు: 7-45 దుర్గాసంగీత: 8-00 ఆం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె: 9-00 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: 1-00 షి. రిలే: 1-30 వాద్యగోష్ఠి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, మాల్: 2-10 ఉ. వా: 2-20 అ. ఆదివాయ్ లోలేకర్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హైదరాబాద్ వి.వలె: 7-0 తె. వా: 7-15 హైదరాబాద్ వి.వలె: 7-45 రేడియో నాట్యవాహిని: 8-00 మీకు కోరిన పాటలు 8-30 నిశాల్: 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా 9-15 ఉ. వా: 9-30 జి మీనాక్ 10 00 మీనా: 10-30 అం వా 10-35 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

266 5 మీ (1130 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోహెర్ట్జ్)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3305 కిలోహెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం 6-30 హైదరాబాద్ ఎ. వలె: 7-45 ప్రసార సమాప్తి

49 02 మీ (6120 కిలోహెర్ట్జ్)

8-00 హైదరాబాద్ ఎ. వలె: 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్ట్జ్)

హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ ఎ. వలె: 2-10 జి. మీనాక్: 2 30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోహెర్ట్జ్)

సాయంత్రం: 6-00 హైదరాబాద్ ఎ. వలె: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 జానపదగేయాలు; 7-45 హైదరాబాద్ ఎ. వలె: 8-30 జి. మీనాక్: 8-55 హైదరాబాద్ ఎ. వలె: 9-15 విజయ వివంచి (రూపకం): 9-30 వి. రిలే: 10-30 హైదరాబాద్ ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్ట్జ్)

(60.98 మీ (4920 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6.40 ఆం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీత మంజరి: 7-30 వర్షియూర్ గురుమూర్తి: 8-00 ఆం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 ప్రసార సమాప్తి.

1-00 వి. సుబోదన: 1-30 ఆం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 ఆం. వా: 6-05 మద్రాసు ఎ. వలె: 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు (ఆంగ్లం): 6-20 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 వి. సుబోధన: 7-00 తె. వా: 7-15 కార్టినెట్. మ్యూజిక్: 7-30 తమిళ నాటిక: 7-45 రామనాథపురం కృష్ణన్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-30 ఆంగ్లప్రసంగం: 9-40 సంగీతామృతం: 10-30 ఆం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

ఇళ్ళలో, వీధుల్లో తెలుగులో మాట్లాడే లెక్చరర్లు పిల్లలకు తెలుగులో బోధించలేరా?

అ. భా. తెలుగు రచయితల మహాసభలో శ్రీ మారేమండ రామారావు ప్రశ్న

తిరుపతి, జూన్ 5

అఖిల భారత తెలుగు రచయితల మహాసభలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కాలేజీ ప్రొఫెసర్ శ్రీ మారేమండ రామారావుగారు ప్రసంగిస్తూ వ్యావహారిక భాషయే విద్యాలయాల్లో బోధనా భాషగా వుండాలని గట్టిగా సమర్థించారు.

అఖిలభారత తెలుగు రచయితల మహాసభ మూడవరోజు జరిగిన రెండవదర్శను శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కాలేజీ ప్రొఫెసర్ డా॥ మారేమండ రామారావు ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కాలేజీ తెలుగు రీడరు శ్రీ వి. యస్. రెడ్డిగారు సభాధ్యక్షత వహించారు. సభలో ప్రధాన ఉపన్యాసకులుగా డా॥ వి. కృష్ణారావు పాల్గొన్నారు.

"విశ్వవిద్యాలయాల్లో విద్యాసంస్థలలో వ్యవహారికభాష" అనే అంశంపై దర్శ సాగింది. విశ్వవిద్యాలయాలలోనూ విద్యాసంస్థలలోను వ్యవహారిక భాషను బోధన భాషగా ప్రవేశపెట్టవలసి శ్రీ పూటూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీ బంగార్రెడ్డి, శ్రీజి. రాజగోపాలరావు తదితరులు పాల్గొన్నారు. అయితే ఈ దర్శంలో యీ వాదాన్ని గట్టిగా బలపర్చి రుజువుచేయగల దిట్టలు ఎవ్వరు పాల్గొనకపోవడం కొట్టవచ్చిన కవ్వించింది. ఆ మాటకొస్తే అలాంటి ఉద్దేశ్యాలు కల్గిన వారు యీ సభకు రాలేదు. ఏ కొద్దిమందో వ్రతిపక్షంగా హాజరయ్యారని చెప్పాల్సివుంటుంది. అంతేగాదు. గత నాలుగైదు, లేక 20 వత్సరాల్లో పాఠశాలరంగంలో వచ్చిన మార్పుల పోకడలను, అభివృద్ధిని వ్యక్తంచేయడమే అనుకున్న తగిన ప్రసంగాలు ఎవరూ చేయలేదు. అంతర్జాతీయ సంబంధాలు పరిమితమైతే ఆంగ్లభాషకు ప్రాధాన్యత కొందరు వెలిబుచ్చుతున్నారు. ఇది వాస్తవం కాదు. వి. వి. పరకాలప్రాంతీయ భాషల్లో విద్య నేర్చితే ఎం. ఎ. క్లాసులో ఇంగ్లీషును బోధన భాషగా చేయవచ్చును. అంతేగాదు. విద్యార్థి శక్తిస్తోమతు అనుబట్టి పలు యితర భాషలుసూడా నేర్చుకోవచ్చును."

తెలుగులో పుస్తకాలు అచ్చువేస్తే ఎలా అమ్ము అవుతాయని వల్లిమ్మ-తెలుగు పుస్తకాలు పార్శ్వగ్రంథాలుగా లేక్తకపా ఏలా చేయవని విద్యాసంస్థలు ఒకరినొకరు నిందించుకుంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని యీ సమస్యను పరిష్కరించాలి అన్నారు.

ఆ తర్వాత డా॥ జి. వి. కృష్ణారావు సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. శ్రీ వేమరాజు నరసింహారావు సమావేశకర్తగా వ్యవహరించారు.

తెలుగు రచయితల మూడవ మహాసభల సందర్భంలో జరిగిన రెండో దర్శను శ్రీమతి అడ్డేపల్లి వివేకానందదేవి ప్రారంభించారు. సభకు శ్రీ కనకంకర్రస్వామి అధ్యక్షత వహించారు. 'నా తొలి రచన' అనే అంశంపై లఘు ప్రసంగాన్ని వ్యాఖ్యాన్ని రచించారు. శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగారు తన తొలి రచన గురించి, 'బారిస్టర్ పార్వతీశం' అను వ్యంగ్యరచనకు ప్రేరేపించిన పుస్తక గురించి వివరించారు.

పరోక్షక్షత వహించిన శ్రీ మొక్కపాటి మాట్లాడుతూ రచనకుముందు కృషి చాలా అవసరమన్నారు. పూర్వ కృషి ఏమాత్రం లేకుండా - వచ్చగానే గ్రంథరచనం జీవితకాలిన లేకుండా గ్రంథ రచన కువ్రమిమవడం మంచిదికాదన్నారు. రచనకుపూర్వం పుస్తకాలు, పుత్రేషం విందా అవసరమన్నారు అని ఏవీ లేకుండా రచనకు పూనుకుంటే అదే మాత్రం పుత్రమమైనదిగా రాణించదన్నారు. ఏదో ఒక సమస్య ఇన్స్పిరేషన్ యివ్వాలి. లేకుంటే వ్రాసిన కవిత్వం కవిత్వంగా రాణించదన్నారు.

వివేకానందదేవి ప్రసంగం

ఆ తర్వాత పరోక్షక్షత వహించిన శ్రీమతి అడ్డేపల్లి వివేకానందదేవి ప్రసంగిస్తూ యి లా అన్నారు:

"తొలిరచన ఎంతకష్టమో తొలిరచనకూడా అంతే. మరీ యీ విషయంలో ఆడవారికి ఎక్కువ అనుభవం వుంటుంది. ఆ మాటకొస్తే ఆడవారు తిట్టడం తీడు చూసినా అందుగానే కన్పిస్తుంది. అది కవిత్వం మాదిరిగానే కన్పిస్తుంది. నన్ను తొలిరచన గురించి మాట్లాడమన్నారు. "ఏమని మాట్లాడను. లోకంలో దయతుప్పన్నవారు-తా కలం చేయుతున్నారా! లేదు. అయితే కొందరే అవని చేస్తున్నారు. వారికి ఏదో ఒక పుటన ఒకశక్తి పుత్తేజిస్తుంటుంది. నేనొకటి ఇదహరిస్తాను. ఒక స్త్రీ నాకు సరిగ్గ పేహికురాలు- కాని అవిడ అనతలపోయింది. తుదిఅనతప్పుతెలుసుకొంది. హుంకకమగానాకుతప్పేందుకుపన్నింది. కాని ఆ సమయంలో నేను ఇంటివద్ద వుండివుంటే అద్భుతమైన సంభవించి వుండేదేమో. అవిడ్ని ఆత్మహత్యనుండి కాపాడి వుండేదాన్నని నాభావం. అపుడు నన్ను కలవైవ్రించి, దానిలో వుద్రేకం పొంది ఒక కథ వ్రాసాను. కాని దాన్ని ఎవ్వరికీ చూపలేదు. ఏ పత్రికకు అమ్ము పంపలేదు. అట్టే దాచిపెట్టి వుంచినాను. ఆ తర్వాతహుడా ఏనేవే వ్రాస్తుండే దాన్ని. ఒకసారి శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి గారు నన్నుఏం చేస్తుంటారూ అన్నపుడు ఏదో వ్రాస్తున్నట్టుంటారని అడిగారు. ఏదో ఉత్తరాలు రాస్తుంటాను. కాని వాటి పనిలేనవి కాదు. తమకు భయం కానే వారికి చూపాను. వారు నారచనల్ని చదివారు. నా తొలి రచనైన ఆకాశం చదివారు. ఆ కథ చదివి వారన్నారు ఇన్నాళ్ళకు కంటి తడి పెట్టించగల కథనువదవారమ్మాయి అన్నారు. అదేనాకు ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని యిచ్చింది. ఎవరైనా కొత్తగా రచనలు చేస్తే వారు చేసినతప్పుల్ని సరిదిద్ది దారికి నడిపి వారు కృషికి దోహదం కల్గించాలి. అంతేగాని వారిని నిరుత్సాహపర్చరాదు."

తనకు లోపించి రాస్తానంటే మంచిదికాదు. మహాకవులందరూ మామూలు ప్రా.తాలను పెళ్ళి-ప్రజలయొక్క జీవన సరళని ఆకళింపు చేసుకొని రచనలు సాగించారు. అలా కాకుండా రచనలు చేస్తే ఎక్కువ కాలం నిల్వవు."

శ్రీమతి అత మాట్లాడుతూ యిలా అన్నారు,

"సంపు కోసరం రచయిత వ్రాయాల్సిన అవసరంలేదు. సమాజాన్ని రచయిత అవలోకించాల్సిన అవసరంలేదు. రచయిత వ్రాసిన వాంట్లోపిన్నత్వంపు సేరుకుపోవడం సంభవం."

శ్రీమతి అత అభిప్రాయాలు శ్రీమతి అడ్డేపల్లి వివేకానందదేవి తన ప్రసంగంలో ఎక్కువ భాగం పుదహరించారు.

ప్రారంభంలో శ్రీ దేవరాజ గోపాలస్వామి ప్రసంగిస్తూ శ్రీ కనకంకర్రస్వామి వారి పరిపాలన కృషిని అనేక విధాలుగా తెలిపారు.

మహాసభ రెండో దర్శ

మహాసభలో మూడవ రోజున ఆదివారం కవితపై శ్రీ అరిపిరాల విశ్వం ప్రసంగిస్తూ శ్రీ ఆర్. యస్. సుదర్శనం వారికి విమర్శనపై, శ్రీ అడపా రామకృష్ణారావు అనువాద సాహిత్యంపై శ్రీ వల్లా రాధాకృష్ణశర్మ, నాటకాలపై శ్రీ ఎ. ఆర్. కృష్ణ ప్రసంగాలు చేశారు. సభకు శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగారు, అధ్యక్షత వహించారు. శ్రీ పోతుదూరి సూర్యనారాయణమూర్తి సమావేశకర్తగా వ్యవహరించారు.

శ్రీ అరిపిరాల సంభాషణ

ఆధునిక కవితపై శ్రీ అరిపిరాల విశ్వం ప్రసంగిస్తూ యిలా అన్నారు:

1950-65 లో ఆధునిక కవిత ఏమనుకుంటుంది. దీనిలో వచ్చిన పరిణామం ఏమిటి యీ విషయమై క్లుప్తంగా చెబుతాను. ప్రతి సామాజిక వ్యవస్థలోనూ తరుగు పాటు అనివార్యమవుతుంది. ప్రగతి పథానికి ఆటంకములుకల్గించేవాళ్ళు వెనుక విడిచివెళ్ళమని వేదాల్లోనే చెప్పివున్నారు. మారుతున్న చైతన్యమనుకునుకకు కొత్తదనం వెతుక్కోవడం జరుగుతూ వుంది. జీవితం యొక్క సమగ్ర దర్శనం ఆధునిక కవిత్వంలో వచ్చిన అభ్యుదయ కవిత్వం చిత్రించింది. భావకవులు వదలివెళ్ళిన లక్షణాన్ని వారు పూర్తి చేశారు. భావకవిత్వంలో శృంగార భావన ఎప్పుడూ వుంటుంది. అభ్యుదయ కవిత్వంలో-ఆధునిక సామాజికాత్మ స్థానం యేర్పరచుకున్నాయి. అభ్యుదయ కవిత్వంలో భౌతికమైనది కన్పిస్తుంది. భావ కవిత్వంలో నీవు-నేను అనేది ఎక్కువ. అభ్యుదయ కవుల్లో సామూహిక లక్షణం ఎక్కువ. జీవితంలోని కష్ట సుఖాలను అభ్యుదయ కవిత్వం ప్రతిబింబించుతుంది. భావ కవిత్వం వదలిపెట్టి వెళ్ళినదాన్ని అభ్యుదయ కవిత్వం పూర్తి చేసింది. భావ కవులు స్వేచ్ఛ కోసరమే రచనలు చేశారు. అభ్యుదయ కవులు ప్రజల సమస్యల కోసం శ్రమించారు. భావ కవుల్లో వ్యక్తిభావం మెరుగు. అభ్యుదయ కవుల్లో సామూహిత్వ మెరుగు."

"మనిషి పెరగాలి - అభ్యుదయ కవిత్వం ఏ జంగా తన ప్రయోజనాన్ని పొందింది ఘదర్శ - తదితర వ్యాకరణబద్ధ భావకవులు కొందరకు రాకీపడ్డారు. కాని అభ్యుదయ అనుచు కేవలం కవిత్వం ఒప్పుకోలేదు. భావ కవిత్వంలోని వ్యక్తిపరమైన పరమకవైతే. సామూహికత్వము వెతుక్కోకపోతే మనిషి బ్రతకలేడు. భావకవుల్లో వ్యక్తిగత ఆకాంక్ష వుంటేగాని, సమాజాన్ని కూడకట్టుకోవాలనే పద్ధతిలేదు. అభ్యుదయ కవిత్వంలో వ్యక్తి చైతన్యమేగాని - ఎదుటవాణ్ణి కూడా చైతన్య పర్చాలనే భావం వుంటుంది. భావ కవుల్లో పూహాగానం ఎక్కువ ప్రేయసీ భావాన్ని వెతుక్కుంటూ తుకకు వారికివారే సర్వస్వాన్ని కోల్పోయారు. కవులు కలలు కనడం అంటే అభ్యుదయ కవులుగా కలలు గన్న పటనలున్నాయి. అందుకు పునాహరణలు శ్రీ గేయాల్లో కన్పిస్తాయి: అంటే గారి వర్గహితమైన మార్క్సిస్టు భావనారితో మెరుగు. సామూహికమైన దోపిడీ వారు వ్యతిరేకిస్తారు.

ఆ రాత్రి భోజనానంతరం శ్రీ బోయి భీమన్నగారి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి శ్రీ టి. కె. భద్రిరాజు సమావేశకర్తగా వ్యవహరించారు. (ఎ. వి.)

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (మద్రాసు) పరీక్షా ఫలితాలు

విశారద (పూర్వార్ధ) — ప్రత్యేక పరీక్ష

మద్రాసు, జూన్ 6

1965 ఏప్రిల్‌లో దక్షిణ భారత హిందీ ప్రచారసభ (మద్రాసు) నిర్వహించిన విశారద (పూర్వార్ధ ప్రత్యేక) పరీక్షలో ఈక్రింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు:

146 43 53 54 56 57 60 నుండి 68 70 నుండి 72 74 75 76 80 85 87 94 97 98 200 02 04 07 08 10 11 14 17 443 60 61 64 66 67 84 501 02 06 07 09 11 నుండి 15 17 19 22 24 25 27 39 40 612 16 17 19 21.

2202 03 06 08 09 12 14 16 20 నుండి 25 27 28 29 32 550 51 52 54 55 57 59 నుండి 62 64 65 68 70 72 నుండి 78 84 నుండి 89 91 నుండి 95 97 600 03 07 10 11 15 17 18 19 22 23 25 30 32 35 38 39 43 44 47 48 49 52 55 నుండి 58 60 61 62 65 66 67 69 నుండి 73 76 77 86 90 701 04 05 11 12 15 21 నుండి 24 26 27 28 30 నుండి 38 45 46 49 57 60 63 నుండి 73 75 76 79 80 88 90 93 95 నుండి 800 02 నుండి 05 08 09 11 నుండి 14 21 22 27 28 29 31 32 33 35 37 39 40 41 44 48 52 56 59 61 నుండి 63 65 నుండి 68 74 నుండి 77 79 85 నుండి 90 95 97 నుండి 99 901 04 07 08 11 12 17 18 22 23 25 27 31 నుండి 32 34 36 నుండి 38 44 47 52 54 56 59 61 నుండి 63 66 73 75 79 నుండి 83 85 86 87 89 90 94 95 97 98 99.

3000 02 03 04 07 08 10 11 12 14 18 19 26 27 30 31 34 నుండి 38 41 43 నుండి 46 48 49 53 54 57 59 63 65 66 67 69 72 73 74 77 78 80 81 82 84 నుండి 89 91 92 94 నుండి 99 100 03 04 06 07 10 (4 2) నుండి 23 27 నుండి 34 39 నుండి 42 47 48 50 నుండి 53 56 57 60 61 69 70 72 నుండి 77 79 83 85 91 95 98 99 200 06 08 10 27 నుండి 32.

ఉత్తరార్ధ (ప్రత్యేక పరీక్ష)

విశారద ఉత్తరార్ధ (ప్రత్యేక) పరీక్షలో ఈక్రింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు:

95 100 01 04 05 06 08 నుండి 11 14 16 17 20 21 22 23 27 32 35 41 317 19 21 22 23 24 26 39 41 42 51 52 58 65 56 58 61 62 63 67 71 72 79 80 99 400 01 03 04 06 74 76 77 78

1997 99

2000 02 నుండి 12 14 17 19 20 351 నుండి 53 59 61 62 66 70 71 76 నుండి 79 81 82 84 నుండి 86 89 నుండి 94 98 99 402 07 14 నుండి 16 19 20 23 నుండి 26 28 నుండి 34 33 34 38 37 44 45 46 48 57 58 61 67 నుండి 69 74 77 79 81 83 85 86 90 91 92 94 96 502 03 04 07 10 13నుండి 15 17 నుండి 21 23 24 25 28 30 నుండి 34 43 44 46 50 52 53 58 59 62 66 64 66 69 70 74 75 నుండి 78 80 81 83 85 87 88 89 91 నుండి 95 98 600 02 05 06 07 22 36 37 41 44 45 49 52 55 57 61 62 65 67 69 70 71 73 నుండి 76 78 79 82 83 85నుండి88 91 92 94 97 99 700 03 05 07 నుండి 14 16 15 17 21 నుండి 24 27 28 30 నుండి 33 35 నుండి 37 42 నుండి 44 46 నుండి 49 51 53 55 నుండి 59 61 నుండి 70 73 74 77 నుండి 79 82 83 86 నుండి 90 92 93 96 97 300 02 నుండి 04 10 నుండి 12 15 19 21 నుండి 26 29 31 32 34 35 38 41 46 49 51 59 60.

II, ప్రాథమికలో పుత్తీర్ణులు: 107.

III. మౌఖిక పరీక్షలో పూర్తి ఉత్తీర్ణులు: 139 316 350 376.

ప్రవేశిక

1965 ఏప్రిల్‌లో నిర్వహించిన ప్రవేశిక ప్రత్యేక పరీక్షలో ఈక్రింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: 4712 4900 5146 5198

ద్వితీయశ్రేణి:

225 26 32నుండి36 39 40 42 45 47 52 54 నుండి 56 58 61 63 66 నుండి 69 71 నుండి 73 75 76 79 80 87 89-93 94 99 300 02 03 07 08 11 నుండి 16 19 22 24 29 32 33 36 700 04 06 నుండి 10 13 14 24 26 43 45 54 52 66 70 72 నుండి 75 77 నుండి 79 81 83 85 87 803 07 నుండి 15 17 18 20 22 నుండి 24 26 నుండి 28 31 32 34 35 42 నుండి 46 69 71 72 74 నుండి 80 83 86 91 93.

1008 09 11 12 14 19 నుండి 21 24 25 29 నుండి 31 35 39

4070 73 74 76 నుండి 78 80 81 84 86 87 90 92 95 నుండి 99 100 531 37 44 45 49 50 56 నుండి 58 61 62 63 75 83 85 88 నుండి 91 95 98 99 600 02 03 05 07 09 13 నుండి 15 17 21 24 29 35 38 39 41 45 54 55 62 నుండి 64 69 73 74 77 80 81 84 నుండి 86 88 703 05 08 09 11 13 17 18 22 41 53 56 65 66 74 79 83 84 87 89 90 92 నుండి 95 97 98 99 801 06 07 14 15 18 20 21 24 32 33 43 నుండి 46 50 51 52 54 58 66 68 69 72 77 79 82 83 85 87 89 901 05 06 08 09 11 17 20 22 25 30 33 40 41 43 47 68 నుండి 70 72 నుండి 75 78 79 80 5002 07 14 19 23 37 38 49 41 47 48 49 52 56 57 58 64 66 71 72 74 నుండి 78 82 85 87 90 నుండి 97 100 01 06 09 11 12 14 17 21 23 29 31 32 34 33 42 45 49 52 56 60 61 62 64 65 67 68 70 నుండి 74 76 82 83 89 92 93 94 99 207 09 నుండి 11 16 14 16 24 29 30 32 35 36 39 50 51 55 56 59 నుండి 64 68 69 74 78 84 85 86 89 94 97 నుండి 99 300 02 03 04 07 08 10 నుండి 13 19 29 నుండి 25 27 30 31 34 33 47 48 56 నుండి 59 62 నుండి 65 67 78 80 84 85 89 401 04 05 10 13 16 21 23 25 52.

మౌఖిక పరీక్షలో పూర్తి ఉత్తీర్ణులు: 821 4072 4083 4724 5053 5835

4967 నుండి వరకు 2005 చేయబడింది.

పొంగబంగారం పట్టివేత

హైదరాబాదు, జూన్ 5

నాంపల్లి రైల్వే స్టేషన్లో. ఇద్దరు వ్యక్తుల వద్ద యస్. జి. యస్. అనే విదేశీ సిగ్నరెట్ 14 డొంగ బంగారు కడ్డీలు స్వాధీనం చేసుకోబడ్డాయి. ఒక్కొక్క కడ్డీ సూమారు 149 గ్రాముల బరువు వున్నవి. 21,000 రు.

నెల్లూరు వాస్తవ్యులైన ఆ యిద్దరు వ్యక్తులను పోలీసు కస్టడీలో వుంచారు.

విచిత్ర దొంగతనం

కాకినాడ, జూన్ 5

కాకినాడ రేవు కార్పొరేషనుకు చెందిన శ్రీ వెండులూరి వీరభద్రం అనే వ్యక్తి స్టేట్ బ్యాంకు నుండి రు. 8 వేలు డ్రాచేసి సంచిలో పెట్టుకొని పట్టపగలే కాకినాడలో పుండగా 12 నం॥ ల కుర్రవాడు కొన్ని పైసలను కాకు ముందర జారవిడిచి చెప్పాడు. ఆ పెద్ద మనిషి శ్రీందను దిగివచ్చి పైసలను ఏరుకుంటూ తన ఆ కుర్రవాడు డబ్బు సంచి చేజిక్కించుకొని ఉడాయించాడు.

ఉబ్బసమునకు ఔషధం

దిగువపోడ్లి సంప్రదించండి:

జూన్ 9, 10 శ్రీ వెంకటేశ్వర లాడ్జి కాకినాడ, జూన్ 11, 12 శ్రీ కనకదుర్గా విలాస్, రాజానగరం విశాఖ-4, జూన్ 14 శాంతివిలాస్, రాజమండ్రి.

డా॥ కె. వి. సందం, (రిజిష్టర్డ్)

అత్తిప నెమలిపుడి, రాపవరం,(PO) కృష్ణా

ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటర్

మెస్సర్స్ వినోద్ & కంపెనీ,

పోస్టుబాక్సు నెం 148 హైదరాబాద్-12

నాణ్యమైన అన్నిరకముల

స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రలు

సులభ వాయిదాలమీద దొరకును

సంప్రదించండి

శేఖర్ ఎంపోరియం

ప్రో॥ దేవినేని చంద్రశేఖరరావు

స్టేషన్ రోడ్ ఫోన్: 75704 సికింద్రాబాద్

భారతి ట్యూటోరియల్ కాలేజి,

(స్థాపితము - 1933)

ప్రిన్సిపాల్: Ch. సద్గుర మూర్తి B A,

రామానాయుడుపేట, మచిలీపట్టణం.

S. S. L. C. మార్చి, అక్టోబరు పరీక్షలకును, మెట్రిక్యులేషన్, జూనియర్, సబ్ జూనియర్ తరగతులకును అనుభవజ్ఞులు, సమర్థులగు ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వబడును.

ప్రోత్సాహకరమగు ఫలితములు -

తరగతులు జూన్ 9 వ తేదీనుండి ప్రారంభము

పశుసంపదే దేశ సౌభాగ్యం

FOOD & ALLIED PRODUCTS. ఫుడ్ అండ్ ఎల్లైడ్ ప్రొడక్ట్స్

★ మీ పశువులు ఆరోగ్యంగా పుష్టిగా ఉండాలంటే ఫుడ్ అండ్ ఎల్లైడ్ ప్రొడక్ట్సువారి ఆహారాన్ని వాడండి. అవి సాటిలేనివి:

★ పశుసంజీవి - ఇది పశువులకు కావలసిన దాతుశక్తినిచ్చి, జీర్ణశక్తిని క్రమబద్ధం చేస్తుంది.

★ క్షీరాబ్ధి: ఇది పాలను అధికమొనర్చి పశువును రోగరహితముగా మార్చగల శక్తిగలది.

పశుసంజీవి, క్షీరాబ్ధిలను ఒకసారి వాడిచూడండి.

ఫుడ్ అండ్ ఎల్లైడ్ ప్రొడక్ట్సు

ఇండస్ట్రియల్ ఎస్టేట్ - C. 9-10 విజయవాడ - 7

మా బ్రాంచి ఆఫీసులు:

విజయవాడ, గుంటూరు, తెనాలి, గుడివాడ, రంపచోడవరం, తిరుపూరు, మంగళగిరి, గన్నవరము.

గన్నవరం పంచాయితీ సమితి

టెండరు నోటీసు

(Secondcall)

Rc/G 4037/64

దిగువ పనిచేయడానికి సీల్డు టెండర్లు కృష్ణాజిల్లా పంచాయితీ మొదటి తరగతి కంట్రాక్టర్లనుండి గన్నవరం పంచాయితీసమితి డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే సమితి ఆఫీసులో ది 17-6-65 న సాయంత్రం గం. 4 లకు తీసుకొనబడును. మరియు అదే రోజున సాయంత్రం గం. 4-30 లకు తెరువబడును.

టెండరు డాక్యుమెంటు 14-6-65 నుండి 16-6-65 వరకు ఆఫీసు పనిచేయుకాలములో సమితి ఆఫీసు మేనేజరుగారివద్ద పొందవచ్చును. ఇందుకుగాను రిక్వెజిషన్ పెట్టుకొనవలెను. వేర్పు టాక్సుతోసహా టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. కంట్రాక్టు నిష్పక్షము పనియెడుకు తెలుపబడినది. టెండరు అంగీకరించుటకు అధికారము కల్గియున్నవాడు ఎట్టి కారణములు తెలుపకుండగనే నిరాకరించుటకు హక్కు కల్గియుండును.

అన్ని రోడ్లు మీటలలో అంకెలలోను రూపాయలు పైసలలో మాత్రమే తెలుపవలెను.

టెండరులో ఇన్‌కంటాక్సు, క్లియరెన్సు సర్టిఫికెట్టు తప్పక జతపరచవలెను. ధరావతు పొయ్యు డిపాజిట్టు గన్నవరములో ట్రెజరీలో గన్నవరము పంచాయితీ సమితి జనరల్ మండ్సు జమను చెల్లించవలెను. చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు, నగదు ఏ పరిస్థితులలోను అంగీకరింపబడవు. గెలుచుకొందిన టెండరుదారు దరిమిలా సెక్యూరిటీ డిపాజిట్ రు 2650/- లు గన్నవరం పంచాయితీ సమితి మండ్సుకు జమ చేసి అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. పర్యు అప్పుడు చేసిన తేదీ నుండి వారము రోజులలో పెండరుదారు పని ప్రారంభించవలెను.

గన్నవరం పంచాయితీ సమితి ఏరియాలో పొట్టిపాడువద్ద ఏటూరు కాలువపై 10/5 వద్ద ఒక బ్రిడ్జి నిర్మాణము ఎస్టిమేటు మొత్తం రు. 150000/-

కాలము ఒక సంవత్సరము మూడు హపసములు.

కంట్రాక్టు వ్రువరము: యస్. యస్. ఫారము నాన్ జ్యు డిపాజిట్టు రు. 2650/- నరిమిలా సెక్యూరిటీ డిపాజిట్టు, 2650/- పెండరు షెడ్యూలు ఖరీదు రు. 20-00.

(సం) యు ఆనందరావు,

ఇంజనీరింగు ఆఫీసర్, ఇన్‌చార్జి

గన్నవరం, 2-6-65

తూ. పాకిస్తాన్‌లో తిరిగి తుఫాన్ బీభత్సం

ఢాకా, జూన్ 5

తూర్పు పాకిస్తాన్ కుష్టర భాగంలోవున్న సీగాగండ్ ప్రాంతంలో గం॥ బురవారం తుఫాన్ వచ్చిన ఫలితంగా కనీసం 4 గురు చనిపోయి వుంటారని అనేకమంది ఆయుకి పుంటారని 'సంగ్‌బాద్' దినపత్రిక వ్రాసింది.

గతనెల 12 నాడు తుఫానుకు గురియైన ప్రాంతాలలోనే యీ తుఫాను వచ్చి చనిపోయి యీ పత్రిక వ్రాసింది. వేళ్ళతో సహా పెళ్ళగించబడ్డ మర్రిచెట్టుక్రింద 4 శవాలు బయటపడ్డాయని గుండకు 70 మైళ్ళదూరంలో గాలి విసిరింది. విరిగి పడినాయి కూలిపోయాయని తెలుస్తున్నది.

ద. ఆఫ్రికా ప్రజాతంత్ర వాదులపై మరికొన్ని నిర్బంధాలు

కేప్‌టౌన్, జూన్ 5

కమ్యూనిస్టులుగా అనుమానింపబడిన వ్యక్తులపై, రాజకీయ నేరస్థులుగా శిక్షింపబడ్డ వ్యక్తులపై కొత్త చర్యలను తీసుకోవడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం సమకం వేసుకొన్న